

# יהוה

# క్రైస్తవ ఆరాధన దినము

## శనివారమా?
## ఆదివారమా?
## ప్రతి దినమా?
## లేక 1,8,15,22,29 దినములా?

| | |
|---|---|
| Yom Rishon - יום ראשון | 1rst Day |
| Yom Sheni - יום שני | 2nd Day |
| Yom Shlishi - יום שלישי | 3rd Day |
| Yom Revi'I - יום רבעי | 4th Day |
| Yom Chamishi- יום חמישי | 5th Day |
| Yom Shishi - יום ששי | 6th Day |
| Yom Shabbat - שבת | Shabbat |




The Creator's Luni-Solar Calendar

| | | | | | | New Moon Day |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| Day 1 | Day 2 | Day 3 | Day 4 | Day 5 | Day 6 | Sabbath |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | | | | | | |


ASSEMBLIES OF THE LIVING ELOHIM-India,International
AOTLE
D.No. 2-20/A, Vuyyuri Vari Meraka (K.V. Podu)
Sakhinetipalli Mandal
East Godavari Dist
Pin: 533 252
Regd No. 262/29th July 2013

డా॥ ఐజక్ ఇ. కుసుమ
అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ యెలోహీమ్
మలికిపురం - 533 253, తూ॥గో॥జిల్లా

మెస్సీయ అను మన పస్కా పశువు వధింపబడెను 1 కొరింథీ 5:7

# పస్కా పులియని రొట్టెల పండుగ దినములు


## (యషువ మెస్సీయ సంస్కార భోజనము)

## నీసాన్ / అబీబ్ 14, 15-21


**It was two days before the Passover and the Festival of Unleavened Bread.** Mark 14:1

**నీసాన్ / ఆబీబ్ 14 పస్కా పండుగ**





**నీసాన్ / ఆబీబ్ 15-21 పులియని రొట్టెల పండుగలు**



# ముందుమాట

ప్రియ సహోదరుడా! సహోదరీ!

యషువ మెస్సీయ నామములో మీకు షలోమ్

క్రైస్తవ సహోదరులు, బోధకులు, వారి సంఘాలు సత్యమును ఆచరించకపోవడమే కాకుండా సత్యమునకు చాలా అడ్డంకుగా తయారయ్యి రకరకాల ప్రశ్నలు, విమర్శలు విశ్రాంతిదినముపై చేస్తున్నారు. వారి కొరకే ఈ చిన్న పుస్తకమును వ్రాయుట జరిగినది. వారి సందేహాలకు జవాబులు ఇచ్చుట జరిగినది ముఖ్యముగా ఇందు :

- క్రీస్తు, క్రైస్తవుడు అనే మాటలు హెబ్రీ బైబిల్లో లేవు.
- క్రైస్తవుడు అనే పదము ఎగతాళిగా పిలవబడినది.
- యషువ మెస్సీయ షబ్బాతు (విశ్రాంతిదినమును) పాటించుట.
- ఆయన శిష్యులు, సమాజము షబ్బాతును (విశ్రాంతిదినమును) పాటించుట.
- విశ్రాంతిదినము యూదులకే గాని మనకు కాదు.
- విశ్రాంతిదినము మనుష్యులకొరకే గాని మనుష్యులు దానికొరకు కాదు.
- దినములతో సంబంధం లేదు ఏ రోజైనా ఆరాధించవచ్చు.
- అపోస్తలులు ప్రతిదినము ఆరాధించారు.
- విశ్రాంతిదినము పాటించేవారిపై ముసుగు ఉన్నది.
- గలతీ 4:10 ప్రకారం దినములు, మాసములు, సంవత్సరములు పాటించనక్కర్లేదు.
- కొలస్సీ 2:16 ప్రకారం విశ్రాంతిదినము కొట్టివేయబడినది.
- కొలస్సీ 2:17 ప్రకారం అది ఒక ఛాయ మాత్రమే.
- 10 ఆజ్ఞలను రెండు ఆజ్ఞలుగా చేసేసాడు.
- ఇప్పుడు కృప, సత్యము మాత్రమే ధర్మశాస్త్రం కాదు.
- గలతీ 3:17 ప్రకారం ధర్మశాస్త్రం ఇప్పుడు లేదు.
- ఎఫెస్సీ 2:14 ప్రకారం విధిరూపకమైన ఆజ్ఞలు ఇప్పుడు లేవు.
- 2కొరింథీ 3:14 ప్రకారం పాతనిబంధన కొట్టివేయబడింది.
- ఇప్పుడు సున్నతి చేయించుకోవాలా?
- గలతీ 5:4 ప్రకారం క్రీస్తు కృప నుండి వేరవ్వుట.

* బాలశిక్షకుని క్రిందలేము.
* అన్నీ సమాప్తము అయ్యిపోయినవి.
* రోమా 4:10 ప్రకారం ధర్మశాస్త్రం సమాప్తమైపోయింది.
* హోషేయ 2:11 ప్రకారం విశ్రాంతిదినం మాన్పించబడింది.
* విశ్రాంతిదినమున చేయకూడనివి మీరు చేస్తున్నారు గదా!
* విశ్రాంతిదినము ఆచరించని వారికి మరణ శిక్ష ఇప్పుడు ఉందా?
* సిలువలో విశ్రాంతిదినం కొట్టివేయబడింది.
* ధర్మశాస్త్రం వలన ఎవరూ నీతిమంతులు కారు, కాలేరు.
* పౌలుగారు విశ్రాంతిదినం పాటించలేదు.
* కొలస్సీ 2:15 ప్రకారం ధర్మశాస్త్రం కొట్టివేసాడు.
* విశ్రాంతిదినమున ప్రయాణం చేయడం లేదా?
* ధర్మశాస్త్రం కొట్టివేయబడింది.
* 1తిమోతి 1:8-11 ప్రకారం ధర్మశాస్త్రం పాపులకు మనకి కాదు.
* ఆదివారం ప్రభువు దినం.
* పెంతెకోస్తు పండుగ ఆదివారమే.
* ఆదివారం పునరుత్థాన దినం.
* అ॥కార్య 20:7 ఆదివారం ప్రభురాత్రి భోజనం.
* ఆదివారం ప్రభువు కనిపించారు
* మార్కు 16:9లో యేసు ఆదివారం లేచాడని వుంది.
* లూనార్ సబ్బాతు సంగతి ఏమిటి?

40 ప్రశ్నలకు సమాధానం వ్రాయడం జరిగినది. గనుక చదువరులు జాగ్రత్తగా చదివి సత్యమునకు ఎదురాడు సాతాను శక్తుల ప్రభావాన్ని ఎదుర్కొని పరమతండ్రితో ఆనందించాలని కోరుకుంటూ ముగిస్తున్నాను. మీరు ఇంకను ప్రశ్నలు, సందేహములు ఉంటే ఈ నంబర్‌కు ఒక మిసిడ్ కాల్ ఇవ్వండి. నేను మీకు ఫోన్ చేసి మాట్లాడతాను.

$ / ₹ వెల : అమూల్యం

సదా ఆయన సేవలో...

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ
98493 85038

మలికిపురం
17-3-2017

# క్రీస్తు, క్రైస్తవులు అనే పదాలు హెబ్రీ బైబిల్లో లేవు

క్రైస్తవుడు అనే పదం హెబ్రీ వ్రాతలలో లేదు. గ్రీకులో కూడా "క్రిస్టియానాస్" అని ఉన్నదే గాని క్రిస్టియన్ / క్రైస్తవులు అని లేదు. క్రొత్త నిబంధనలో ఈ పదం అనగా క్రైస్తవుడు అనే పదం తర్జుమా చేయబడిన బైబిళ్ళలో మాత్రమే కనిపిస్తుంది.

1. అ॥కార్య 11:26
2. అ॥ కార్య 26:28
3. 1పేతురు 4:16

క్రీస్తు అనబడిన పదము నుండి క్రైస్తవుడు అనే పదం సృష్టించబడినది. అది కేవలం బైబిలు తర్జుమాదారులు కల్పించిన పదమే గాని పరిశుద్ధాత్మ ద్వారా పలికించబడిన పదము కాదు. యషువ మెస్సీయ అనునది ఆయన అసలైన నామము అయితే గ్రీకులో ఈసోస్ క్రిస్టోస్ అనీ, ఇంగ్లీషులో జీసస్ క్రైస్ట్ అనీ, తెలుగులో యేసుక్రీస్తు అని తర్జుమాదారులు తప్పుగా తర్జుమా చేయడం ద్వారా...... క్రైస్తవుడు అనే సంకరపదం ఏర్పడింది. వాస్తవానికి ఈ పదాన్ని అ॥కార్య 11:26 అన్యదేశమైన సిరియాలోని అంతియొకయలో రోమీయులు మెస్సీయను నమ్మినవారిని ఎగతాళిగా ఇలా పిలిచినట్లు చరిత్ర ఋజువు చేస్తున్నది. ఈ ఎగతాళిగా అన్న పదమును క్రైస్తవ అబద్ధబోధకులంతా ఎంతో ఘనమైనదిగా చెప్పి జనములను మోసం చేసారు, చేస్తున్నారు. అ॥కార్య 11:26 మొట్టమొదట అంతియొకయలోని శిష్యులు క్రైస్తవులు / క్రిస్టియానాస్ (గ్రీకు) అనబడిరి. ఇది దూషణగాను, ఎగతాళిగాను ఉపయోగించబడిన పదమని కింగ్‌జేమ్స్ వెర్షన్ బైబిలు కూడా ఒప్పుకుంటుంది చూడండి.

1. **Acts 11:26 The believers called Christians first in Antioch.**
   **The name Christians was at first a derogatory term, referring to the people of the Christ. The KJV study Bible page 1686**
2. Acts 11:26 And the talmidim were called "**Mashiahiyim**" first in Anti okeia
   Halleluyah Scriptures
3. Acts 11:26 And the disciples were called **Messianists** first in Antioach
   ROSN NT (KJV Revised)
4. Acts 11:26 And the talmidim were called **Nostrim** first in Antioch.
   This term is Christian as it appears in both the Greek and Aramaic versions. This was a derogatory term as these at Antioch made fun of the "**little moshiachs**".
   Restoration Scriptures Page no 1116
5. Aramaic English N.T, page 338 also says the same. The Scriptures also tells the same.
6. Acts 11:26 As it was in Antioch that the talmidim for the first time were called "**Messianic**". Complete Jewish Bible page no = 1376
7. **Christian** it was a term of reproach for the followers of the savior.
   ROSNB NT page 165 (Messianists)

యూదులందరూ మెస్సీయ (అభిషిక్తుడు) దానియేలు 7:25 వస్తాడని ఎదురు చూసారు గాని క్రీస్తు వస్తాడని ఎదురు చూడలేదు. యూదులకు క్రిస్టోస్ అనే గ్రీకు, సంకరనామము తెలియదు.

యోహాను 1:41 మేము మెస్సీయను కనుగొంటిమి యోహాను 4:25 మెస్సీయ వచ్చునని నేనెరుగుదును. అయితే ఈ తప్పుడు తర్జుమాదారుల ఈ పదాన్ని కరెక్టుగా తర్జుమా చేయకుండా **"క్రీస్తనబడిన మెస్సీయ"** అని యోహాను 4:25లో వ్రాసారు. ఇలాంటి తప్పుడు తర్జుమా చేయడం వలన అసలు పదం మరుగున పడిపోయి సంకర పదానికి శక్తి వచ్చింది. అందువలనే అబద్ధ బోధకులు **క్రైస్తవులు వేరు – యూదులు వేరు** అని విభజించి దొంగబోధలు చేస్తున్నారు. ఒకసారి ఒక ఆరితేరిన అబద్ధ బోధకుడ్ని అడిగాను. క్రైస్తవులు ఎవరు? యూదులు ఎవరు అని? యూదులంటే యూదులే వాళ్ళే ఇశ్రాయేలీయులు :క్రైస్తవులంటే క్రీస్తును వెంబడించువారు అన్నాడు. మరి నీ లెక్క ప్రకారమే క్రీస్తు (మెస్సీయ) ఎవరు అని అడిగాను. నోట మాట రాలేదు. మెస్సీయ ఎవరో బైబిల్లో చూపిస్తాను నమ్ముతావా అని అడిగి యోహాను 4:9 చదివించాను.

**"యూదుడవైన నీవు సమయస్త్రీనైన నన్ను"** ఇప్పుడు చెప్పు మెస్సీయ యూదుడు అవునా? అవును సార్ అన్నాడు. మరి మెస్సీయ యూదుడైనపుడు మెస్సీయను వెంబడించేవారు ఏమవుతారు? అని అడిగితే ఆలోచనలో పడ్డాడు. మెస్సీయ యూదుడైనపుడు మెస్సీయను వెంబడించు వారంతా యూదులే అవుతారు. అప్పుడు క్రీస్తు లేక క్రైస్తవుడు అనే పదానికి విలువ ఎక్కడుంటుంది? అప్పుడు అబద్ధ బోధకులు **"యూదులు వేరు – క్రైస్తవులు వేరు"** అనడానికి తావెక్కడిది? ఇది అసలు రహస్యం. అపోస్తలులు వ్రాసిన వ్రాతలలో వారు క్రీస్తు అని గాని క్రైస్తవులు అని గాని వ్రాయలేదు. గనుక మొదటి శతాబ్దంలో క్రైస్తవులు అన్న మాట లేదు. **"క్రీస్తు సంఘం"** అనే చెత్త సంఘం గాళ్ళు ఈ విషయాన్ని గ్రహించాలని కోరుతున్నాను.

అపోస్తలుడైన సౌలును ఎవరూ క్రైస్తవుడు అని అనలేదు గాని నజరేయుల మతబేధమునకు నాయకుడు (అ॥కార్య 24:5) అని అన్నారు. మొదటి శతాబ్దములోని విశ్వాసులందరూ యూదులతో సమానంగా పరమతండ్రియైన యావెను ఆరాధించారు. పరమతండ్రియైన యావె కూడా యూదులకు అన్యులకు సమానవరం అనుగ్రహించాడు. అ॥కార్య 10:44–48 అపోస్తలుడైన సౌలు యూదులతో అన్యజనులను సమాధానపరిచాడని ఎఫెసీ 2:11–22లో వ్రాస్తున్నాడు. అదే రీతిగా యూదులు ఒలీవచెట్టుగాను, అన్యులు అడవి ఒలీవచెట్లుగాను పోల్చి వీరిని వారితో అంటుకట్టినట్లు రోమా 11:1324లో వ్రాస్తున్నాడు. అన్యులు + యూదులు కలిసి విశ్రాంతి దినమున ఒకే ఆరాధన మందిరములో ఆరాధించినట్లు అ॥కార్య 13:42–46 ఋజువు చేస్తున్నది.

అసలు ఈ క్రైస్తవ బోధకులు చెప్పేవన్నీ దొంగమాటలు, తప్పుడు సువార్త. వీళ్ళ బోధకీ – ఆది అపోస్తలులు బోధించిన బోధకు అసలు సంబంధమే లేదు. వీళ్ళకి యూదులకు – అన్యులకు ఉన్న సంబంధం ఏమిటో కూడా తెలియదు. పనికిమాలిన బోధలు, పనికిమాలిన పుస్తకాలు, పనికిమాలిన ప్రసంగాలు, పిట్టకథలు, చెత్త కబుర్లు చెప్పడం తప్ప క్రైస్తవ బోధకులకి అసలు


సత్యమే తెలియదు. వీళ్ళు మహా దొంగలు. వాక్యాన్ని వక్రీకరించడంలో ఆరితేరిన గజదొంగలు.

ప్రతీ మతానికి ఒక గురువు ఉంటాడు అలాగే మెస్సీయను వెంబడించువారికి మెస్సీయయే గురువు, మాదిరి, గురి. ఆయన అడుగు జాడలలోనే మనమంతా నడవాలి. అలాంటి ఆయన మాదిరి, ఆయన అడుగుజాడలే వదిలేసి ఎవడి ఇష్టం వచ్చినట్లు వాడు ఒక్కో మిషను, డినామినేషను పెట్టేసుకుని ఎవడికి వాడే హద్దులు నియమించేసుకుని నేను గొప్ప అంటే నేనే గొప్ప అంటే ఎలా కుదురుతుంది? అపోస్తలుడైన సౌలులాంటి గొప్ప భక్తుడే 1 కొరింథీ 11:1లో నేను మెస్సీయను పోలి నడుస్తున్నాను అని అంటున్నాడు.

యషువ మెస్సీయ సహితం తనను వెంబడించమని, తను చేసిన మాదిరి ప్రకారం మనలను చేయమని చెప్పాడు. యోహాను 13:12-14, 1పేతురు 2:21- కాబట్టి ఆయన మాదిరి, ఆయన చేసిన పనులు మనం చేయవలసిన వారమైయున్నాము.

క్రైస్తవ బోధకులు 100% తప్పులో ఉన్నారు. అసలు క్రైస్తవ్యం లేక క్రైస్తవ మతం / మార్గం అంటేనే తప్పు మార్గంలో ఉంది. క్రైస్తవులు అంటే అక్రమస్తులు. వీళ్ళకి ఒక క్రమం లేదు. ధర్మశాస్త్రం లేదు. విచ్చలవిడి జీవితం, వ్యర్థ సంచారం, తప్పుడు సువార్తతో నిండి వున్నారు. వీళ్ళ ద్వారా గాని, వీళ్ళ బోధలద్వారా గాని పరలోకం చేరడం అనునది జరగని పని. అందుకే సత్యాన్వేషణ చెయ్యాలి. బైబిలు ఏమి బోధిస్తున్నదో అలాగే నడవాలి. మనకు మాదిరి, గురి అయిన యషువ మెస్సీయను మనం వెంబడించి పరలోకం చేరవలసిన వారమైయున్నాము.

ఈ నామకార్థ క్రైస్తవ బోధకులకు ఆయన ఒరిజనల్ పేరు **"యషువ మెస్సీయ"** అని తెలియదు. ఒకవేళ తెలిసినా ఆ నామం చెప్పరు, ఆ నామంలో బోధించరు. వీళ్ళు బోధించే సంకర నామములు ఆది అపోస్తులులకు తెలియవు. గనుక ఎంత వ్యత్యాసం ఉందో గమనించండి. యషువ మెస్సీయ ఆచరించిన పండుగలు, ఆయన నడిచిన విధానము, ఆయన ప్రజలకు చెప్పిన, చూపిన నియామక కాలములు మనకు అర్థం కావాలంటే బైబిలు క్యాలెండరును మనం నేర్చుకోవాలి. కాలములు, సమయములు మనం తెలుసుకోవాలి. ఆయన మాదిరి + ఆయన చనిపోయి తిరిగి లేచిన తరువాత ఆయన శిష్యుల మాదిరి మనం ఖచ్చితంగా తెలుసుకొని పాటించాలి. అప్పుడు గాని మనం పరలోక రాజ్యం చేరలేము. ఎందుకంటే, ఆయనే మనకు మార్గము, సత్యము, జీవము.



**యషువ మెస్సీయ ఆరాధించిన దినము వి(శాంతి దినము (వి(శాంతిదినము అంటే శనివారము మత్తయి 28:1)**

యషువ మెస్సీయ వాడుక (లూకా 4:16, 1పేతురు 2:21)

| **యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట** | | **ఆదివారం** |
|---|---|---|
| 1. మత్తయి 4:2 | యషువ వారి **సమాజమందిరములలో** బోధించుచూ (ఎలోహీం) రాజ్యమున గూర్చిన సువార్తను (ప్రకటించుచూ, (ప్రజలలోని (ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచూ గలిలయయందంతట సంచరించెను. | ? |
| 2.మత్తయి 9:35 | యషువ వారి **సమాజమందిరములలో** బోధించుచూ రాజ్యసువార్త (ప్రకటించుచూ, (ప్రతివిధమైన రోగమును, (ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచూ, సమస్త పట్టణముల యందును, (గ్రామముల యందును సంచారము చేసెను. | ? |
| 3.మత్తయి 12:8: | కాగా మనుష్యకుమారుడు **వి(శాంతిదినమునకు** సర్వాధికారియై యున్నాడు. | ? |
| 4. మత్తయి 12:9 | ఆయన అక్కడ నుండి వెళ్ళి వారి **సమాజమందిరములలో** (ప్రవేశించినప్పుడు..........! | ? |
| 5. మత్తయి 13:53 | యషువ ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత ఆయన అక్కడ నుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి, **సమాజమందిరములో** వారికి బోధించుచుండెను. | ? |
| 6. మత్తయి 24:20 | అప్పుడు మహా(శమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను **వి(శాంతిదినమందైనను** సంభవింపకుండ వలెనని (ప్రార్థించుడి. | ? |
| 7. మార్కు 1:21 | అంతట వారు కపెర్నహూములోనికి వెళ్ళిరి. వెంటనే ఆయన **వి(శాంతిదినమున సమాజమందిరములోనికి** పోయి బోధించెను | ? |
| 8.మార్కు 1:39 | ఆయన గలిలయయందంతట వారి **సమాజమందిరములలో** (ప్రకటించుచు దయ్యములను వెళ్ళగొట్టుచూ నుండెను | ? |
| 9. మార్కు 2:28 | అందువలన మనుష్యకుమారుడు **వి(శాంతిదినమునకును** సర్వాధికారియై యున్నాడని వారితో చెప్పెను. | ? |
| 10. మార్కు 3:1 | **సమాజమందిరములో** ఆయన మరల (ప్రవేశింపగా అక్కడ ఊచచెయ్యి గలవాడు ఒకడుండెను. | ? |
| 11. మార్కు 6:2 | వి(శాంతిదినమున వచ్చినప్పుడు ఆయన **సమాజమందిరములో** బోధింపనారంభించెను. | ? |

| యషువ మెస్సీయ షబ్బాత్ (విశ్రాంతిదినం) శనివారమున బోధించుట | | ఆదివారం |
|---|---|---|
| 12. లూకా 4:15 | ఆయన అందరిచేత ఘనతనొంది, వారి **సమాజమందిరములలో** బోధించుచూ వచ్చెను | ? |
| **13. లూకా 4:16** | **తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి వెళ్ళి,చుదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంధము ఆయన చేతికియ్యబడెను.** | ? |
| 14. లూకా 4:31 | అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, **విశ్రాంతిదినమున** వారికి బోధించుచుండెను | ? |
| 15. లూకా 4:44 | తరువాత ఆయన యూదయ **సమాజమందిరములో** ప్రకటించుచుండెను | ? |
| 16. లూకా 6:5 | కాగా – మనుష్యకుమారుడు **విశ్రాంతిదినమునకును యజమానుడని** వారితో చెప్పెను | ? |
| 17. లూకా 6:6 | మరియొక **విశ్రాంతిదినమున ఆయన సమాజమందిరములోనికి** వెళ్ళి బోధించుచున్నప్పుడు | ? |
| 18. లూకా 13:10 | **విశ్రాంతిదినమున ఆయన యొక సమాజమందిరములో** బోధించుచున్నప్పుడు | ? |
| 19. యోహాను 9:14 | ఆయన కపెర్నహూములో బోధించుచూ **సమాజమందిరములో** ఈ మాటలు చెప్పెను | ? |
| 20.యోహాను 18:20 | యషువ బురదచేసి వాని కన్నులు తెరచిన **దినము విశ్రాంతిదినము** | ? |
| 21.యోహాను 18:20 | యషువ–నేను బాహాటముగా లోకము యెదుట మాటలాడితిని యూదులందరూ కూడివచ్చు సమాజమందిరములోను దేవాలయములోను ఎల్లప్పుడును బోధించితిని. | |
| **యషువ మెస్సీయ మరణానంతరము సమాజము, శిష్యులు షబ్బాతును (శనివారమున) కూడుట బోధించుట** | | |
| 22. లూకా 23:56 | యషువ మెస్సీయ మరణానంతరము నీసాన్ 17వ తారీఖు (లూకా 23:56) **విశ్రాంతిదినము** నాచరించిరి | ? |
| 23. నీసాన్ 24 | **విశ్రాంతిదినము** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములో **ఇది మొదటిది.**) | ? |
| 24. జీవ్ 1 | **విశ్రాంతిదినము** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతి దినములో **ఇది రెండవది.**) | ? |
| 25. జీవ్ 8 | **విశ్రాంతిదినమును** ఆచరించిరి (పస్కానండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో **ఇది మూడవది.**) | ? |


| | | |
|---|---|---|
| 26. జీవ్ 15 | **విశ్రాంతిదినమును** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో **ఇది నాలుగవది**) | ? |
| 27. జీవ్ 22 | **విశ్రాంతి దినమును** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో **ఇది ఐదవది.**) | ? |
| 28. జీవ్ 29 | **విశ్రాంతిదినమును** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో **ఇది ఆరవది.**) | ? |
| 29. సీవాన్ 7 | **విశ్రాంతిదినమును** ఆచరించిరి (పస్కానుండి పెంతెకోస్తు వరకు లెక్కించు విశ్రాంతిదినములలో **ఇది ఏడవది.**) | ? |
| 30. అ॥కార్య 2:1 | **వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ)** సీవాన్ 8 | ? |
| 31. అ॥కార్య 3:1 | యెరూషలేములోని శృంగారమను యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో (లేవి 23వ అధ్యాయం యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 32. అ॥కార్య 8:1 | **యెరూషలేములోని యావె ఆలయము** (తెరువబడేది యావె నియామక కాలములో (లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 33. అ॥కార్య 8:27 | **నపుంసకుడు యెరూషలేమునకు ఆరాధించుటకు వచ్చిన యావె ఆలయము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 34. అ॥కార్య 9:2,20 | **దమస్కులోని యషువ మెస్సీయ సమాజమందిరములు** | ? |
| 35. అ॥కార్య 9:28 | యెరూషలేములోని యావె ఆలయము (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+యోబు24:1+ యెహేజ్కేలు 46:1,3,9) | ? |
| 36. అ॥కార్య 9:31 | **యూదయ గలిలయ సమరయ సమాజములు** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 37. అ॥కార్య 11:22 | **యెరూషలేములోని సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ ఆద్యాయం + యోబు 24:1 +యెహెజ్కేలు 46:1, 3, 9 | ? |
| 38. అ॥కార్య 13:1 | **సిరియా దేశములోని అంతియొకయ సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+ యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 39. అ॥కార్య 13:5 | కుప్రలోని సలామి సమాజమందిరము సలామిలో ఉండగా యూదుల **సమాజమందిరములలో** ఎలోహీం వాక్యము ప్రచురించుచుండిరి | ? |
| 40. అ॥కార్య13:14 | అప్పుడు వారు పెర్గె నుండి బయలుదేరి పిసిదియలోనున్న అంతియొకయకు వచ్చి విశ్రాంతిదినమందు **సమాజమందిరములోనికి** వెళ్ళి కూర్చుండిరి. | |

| | | |
|---|---|---|
| 41. అ॥కార్య 13:2 | యెరూషలేములోని కాపురముండువారును, వారి అధికారులును అయినను **ప్రతి విశ్రాంతిదినమున** చదవబడుచున్న ప్రవక్తల వచనములనైనను గ్రహింపక | ? |
| 42. అ॥కార్య13:42 | వారు **సమాజమందిరములో** నుండి వెళ్ళుచుండగా ఈ మాటలను **మరుసటి విశ్రాంతి దినమున చెప్పవలెనని** (అన్య)జనులు వేడుకొనిరి (Gentiles అని ఇంగ్లీషు బైబిల్లో వుంది. అంటే అన్యజనులు అని అర్థం) | ? |
| 43. అ॥కార్య13:44 | మరుసటి **విశ్రాంతిదినమున** దాదాపుగా ఆ పట్టనమంతయు ఎలోహీం వాక్యమును వినుటకు కూడివచ్చెను | ? |
| 44. అ॥కార్య14:21 | ఈకొనియాలో జరిగినదేమనగా,వారు కూడి **సమాజమందిరములో** ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు యూదులను గ్రీసు దేశస్తులను విశ్వసించిరి. | ? |
| 45. అ॥కార్య14:23 | **లుస్ర, దెర్బె, ఈకొనియ సమాజమందిరములో** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 46. అ॥కార్య14:25 | **పెర్గెలో వాక్యము బోధించి** అత్తాలియాకు దిగివెళ్ళిరి (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 47. అ॥కార్య14:27 | **అంతియొకయ సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 48. అ॥కార్య15:3 | **అంతియొకయ సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 49. అ॥కార్య15:4 | **యెరూషలేములోని సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 50. అ॥కార్య15:21: | **సమాజమందిరములో** ప్రతి విశ్రాంతిదినమున మోషే లేఖనములు చదువుట వలన మునుపటి తరముల నుండి అతని నియమును ప్రకటించువారు ప్రతి పట్టణములో ఉన్నారని చెప్పెను. | ? |
| 51. అ॥కార్య15:22: | **యెరూషలేములోని సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 52. అ॥కార్య15:23 | **అంతియొకయ, సిరియా, కిలికియ సమాజములు** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9) | ? |

| | | |
|---|---|---|
| 53. అ॥కార్య16:5 | **సమాజములు** విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను | ? |
| 54. అ॥కార్య16:13 | **ఫిలిప్పీ సమాజమందిరము విశ్రాంతిదినమున** గవిని దాటి నదీతీరమున ప్రార్ధన జరుగుననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడి వచ్చిన స్త్రీలతో మాట్లాడుచుంటిమి | ? |
| 55. అ॥కార్య17:1 | వారు అంఫిపొలి,అపొలోనియ పట్టణములమీదుగావెళ్ళి థెస్సలోనికకు వచ్చిరి. అక్కడ యూదుల **సమాజమందిరమొకటి** యుండెను | ? |
| 56. అ॥కార్య17:2 | **గనుక సౌలు తన వాడుక చొప్పున సమాజపు వారియొద్దకు వెళ్ళి.... మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను** | ? |
| 57. అ॥కార్య17:10 | వెంటనే సహోదరులు రాత్రివేళ సౌలును సీలను బెరయకు పంపించిరి. వారు వచ్చి యూదుల **సమాజమందిరములో** ప్రవేశించిరి | ? |
| 58. అ॥కార్య17:17 | కాబట్టి **సమాజమందిరములలో** యూదులతోను భక్తిపరులైన వారితోను ప్రతిదినమున సంతవీధిలో తన్ను కలుసుకొను వారితోను తర్కించుచు వచ్చెను | ? |
| 59. అ॥కార్య18:4 | **ఏథెన్సులోని కొరింథి సమాజము** అతడు విశ్రాంతిదినమున సమాజ మందిరములలో తర్కించుచూ యూదులను, గ్రీసు దేశస్తులను ఒప్పించుచుండెను. | ? |
| 60. అ॥కార్య18:18 | **కెంక్రేయలోని సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 61. అ॥కార్య18:19 | **ఎఫెస్సు సమాజమందిరము** తాను మాత్రము సమాజమందిరములో ప్రవేశించి యూదులతో తర్కించుచుండెను | ? |
| 62. అ॥కార్య18:27 | **అకయలోని సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలంలో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 63. అ॥కార్య19:8 | అతడు **సమాజమందిరములోనికి** వెళ్ళి ప్రసంగించుచు, యెలోహీమ్ రాజ్యమును గూర్చి తర్కించుచు ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను | ? |
| 64. అ॥కార్య20:6 | **త్రోయలోని సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 65. అ॥కార్య20:15 | **అస్సు,మిలేతు సమాజమందిరములు** (తెరువబడేది యావె నియామక కాలంలో లేవీ 23వ అధ్యాయం+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 66. అ॥కార్య21:3,4 | **తూరులోని సమాజమందిరములు** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 67. అ॥కార్య21:7 | **తొలెమాయి సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |

| | | |
|---|---|---|
| 68. అ॥కార్య21:8 | **కైసరియలోని సమాజమందిరము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23 వ అధ్యాయము +యోబు 24:1+యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 69. అ॥కార్య21:17 | **యెరూషలేములోని సమాజమందిరములు** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం+యోబు24:1+యెహెజ్కేలు46:1,3,9) | ? |
| 70. 1కొరింథీ16:19 | **ఆసియాలోని సమాజమందిరములు** (తెరువబడేది యావె నియామక కాలంలో లేవీ 23వ అధ్యాయము +యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 71. రోమా 16:4 | **అన్యజనులోని సమాజమందిరములు** (తెరువబడేది యావె నియామక కాలంలో లేవీ 23వ అధ్యాయము+యోబు 24:1+ యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| | **సహోదరుల ఇంట ఉన్న సమాజములు** | |
| 1. రోమా 16:4 | అకుల, ప్రిస్కిల్ల **ఇంట ఉన్న సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 + యెహెజ్కేలు 46:1,3,9) | ? |
| 2. 1 కొరింథీ 16:19 | అకుల్ల, ప్రిస్కిల్ల **ఇంట ఉన్న సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | ? |
| 3. ఫిలేమోను 1:2 | ఫిలేమోను **ఇంట ఉన్న సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,9 | |
| 4. కొలస్సీ 4:15 | నుంఫా **ఇంట ఉన్న సమాజము** (తెరువబడేది యావె నియామక కాలములో లేవీ 23వ అధ్యాయం + యోబు 24:1 యెహెజ్కేలు 46:1,3,4 | ? |

సమాజ మందిరములన్నీ విశ్రాంతిదినముననే (శనివారముననే) తెరవబడతాయి. మొదటి శతాబ్దంలో ఆది అపోస్తలులు "ఆదివారం ఆరాధనలు" చెయ్యలేదు. ఆదివారం ఆరాధన అనునది బైబిలు బోధకు వ్యతిరేకం.



# అబద్ధ బోధకుల ప్రశ్నలు - వాటికి జవాబు

**1. విశ్రాంతిదినము యూదులకే యివ్వబడినది గాని అన్యులైన మనకు కాదు**

జ. మార్కు 2:27 చదువు విశ్రాంతిదినము మనుష్యుల కొరకు అని వుంది. మనుష్యులంటే యూదులేనా? లేక ఇశ్రాయేలీయులేనా? అన్యులమైన మనం మనుష్యులం కామా? యషువ మెస్సీయ అందరికీ ప్రభువు (అ॥కార్య 10:36) అని మీరు బోధిస్తున్నారు గదా! మరి అదే యషువ మెస్సీయ విశ్రాంతిదినమునకు ప్రభువైయున్నాడని మార్కు 2:28 బోధిస్తుంది. దానికి మీ సమాధానం ఏమైయున్నది. గనుక ఆలోచించండి. అయినా మీకు బుద్ధి జ్ఞానం లేక గాని

- క్రొత్త నిబంధన ఇశాయేలు వారిది, యూదులది. యిర్మియా 31:31 హెబ్రీ 8:
- దేవోక్తులు యూదులవి అంటే లేఖనాలు యూదులవి రోమా 3:1,2
- రక్షకుడు యూదుడు యోహాను 4:9
- రక్షణ యూదులలో నుండే వచ్చింది 4:22
- సువార్త అక్కడ నుండే ప్రారంభం అయ్యింది. అ॥కార్య 1:8, మత్తయి 28:19
- అన్యులను, ఇశ్రాయేలుతోనే అంటుకట్టాడు ఎఫెస్సీ 2:11-22
- అన్యులు అడవి ఒలీవ చెట్టు - ఇశ్రాయేలు ఒలీవ చెట్టు రోమా 11:
- అన్యులు - ఇశ్రాయేలుతో సహపౌరులు ఎఫెస్సీ 2:11-22
- యూదులకీ అన్యులకీ సమానవరం అనుగ్రహింపబడినది అ॥కార్య 10:44-48

  అన్యులు వేరు - ఇశ్రాయేలీయులు వేరు అనునది సాతాను బోధ, క్రైస్తవ్యం ఈ సాతాను బోధలోనే వుంది. క్రైస్తవులకీ సాతానుకీ చాలా దగ్గర సంబంధం వుంది. అందుకే విశ్రాంతిదినం అనగానే అది యూదులది మనకు కాదు అంటున్నారు. అసలు వాక్య ప్రకారం చూస్తే మీకు ఏమి వుంది? గాడిదగుడ్డు ఏమీ లేదు. కేవలం ఆయన ప్రేమించి అన్యజనులకు ద్వారం తెరిచాడు, ఇశ్రాయేలీయులకు చేయబడిన విందులో పాలిభాగస్తులుగా పిలిచాడు మత్తయి 22:1-14. గనుక గర్వం, అతిశయం ప్రదర్శించడాన్కి అన్యులకు ఆస్కారం లేదు. వారితో సహపౌరులుగా జీవించడం కొరకే ఆయన మనిద్దరికీ సమాధానకర్తగా వ్యవహరించాడు. ఎఫెస్సీ 2:11-22

**2. విశ్రాంతిదినము మనుష్యుల కొరకే గాని మనుష్యుడు విశ్రాంతిదినము కొరకు కాదని మార్కు 2:27 చెపుతుంది. గనుక విశ్రాంతిదినంతో మనకు సంబంధం లేదు.**

జ. మీ సోదె తెలివితేటలకు నా జోహార్లు గాని, ఈ వాక్యం చదివి జవాబు చెప్పండి. 1కొరింథీ 11:9 మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. అంటే స్త్రీకి – పురుషుడికి సంబంధం లేదనా?

| మార్కు 2:27 | 1కొరింథీ 11:9 |
|---|---|
| మరియు – విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు. | మరియు స్త్రీ పురుషుని కొరకేగాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు |

* రోడ్లు బస్సుల కొరకేగాని బస్సులు రోడ్ల కొరకు కాదు. దాని అర్థం ఏమిటో?
* రైలు పట్టాలకొరకే గాని పట్టాలు రైలు కొరకు కాదు దీని అర్థమేమిటో?

బైబిల్లో దేవుడు 7 దినములను చేసి వాటిలో 6 దినములు పనిదినములుగా చెప్పాడు ఆది 1:1–2:3, యెహెజ్కేలు 46:1, లూకా 13:14. 7వ దినము విశ్రాంతిదినము అది పాతనిబంధనలోను, క్రొత్తనిబంధనలోను అదే రోజు. రోజుకు మార్పు లేదు. దేవుని శాసనాన్ని మార్చే అధికారం మట్టితో చేయబడిన మనిషికి లేదు. గనుక ఆయన ఆజ్ఞలకు తలవొగ్గి జీవించడమే మనకు శ్రేయస్కరము. అబద్ద బోధకులను నమ్మి, వాళ్ళ బోధలను నమ్మి నరకాన్కి పోకండి.

**3. దినములతో సంబంధం లేదు. అన్ని దినాలు సమానమే; ఏ దినాన్నైనా ఆరాధించవచ్చు. సమయం అనక అసమయమనక దేవుణ్ని స్తుతించవచ్చు. ఆరాధించవచ్చు : రోమా 14:6 ఒకసారి చదువు.**

జ. ఇది సాతాను బోధకులు చెప్పే తప్పుడు మాట. ఎప్పుడు బడితే అప్పుడు, ఎక్కడ బడితే అక్కడ ఆరాధించమని బైబిలు చెప్పడం లేదు. ఒకసారి **యెహెజ్కేలు 46:1–9** వరకు చదువు తెలుస్తుంది. అన్ని దినాలు సమానం కావు. అందరి ఆడవాళ్ళు సమానం కాదు. ఆడవాళ్ళకు వావివరుసలు ఉన్నట్లే దినాలకు కూడా అర్థం ఉంది. ఒక్కో దినానికి ఒక్కో ప్రాధాన్యత ఉంది.

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| తల్లి | అక్క | చెల్లి | చిన్నమ్మ | పెద్దమ్మ | కూతురు | భార్య |

వీళ్ళందరూ ఆడవాళ్ళే, వీళ్ళందరూ సమానమేనా? ఇక్కడ నీకు వావి వరుసలు తెలుస్తున్నాయి గదా! రోజుల దగ్గర నీకు ఎందుకు తెలియడం లేదు? పనిచేయు దినములు, పండుగ

దినములు, నియామక కాలములు తెలియకుండా ప్రతీవాడు బోధకుడిగా చెలామణి అవుతుంటే ప్రజలు అక్రమస్తులుగా కాక క్రమము ఎక్కడ నేర్చుకుంటారు?

❈ పనిచేయు ఆరు దినములు యెహెజ్కేలు 46:1

❈ పనిచేయు ఆరు దినములు లూకా 13:14

| పనిచేయు దినములు | | | | | | **విశ్రాంతిదినము** |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | **7** |
| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | **శనివారము** |

యషువ మెస్సీయగాని, ఆయన శిష్యులుగాని పనిచేయు ఆరుదినములలో ఆరాధనలు చేయలేదు. వారి సమాజమందిరములు ఆరుదినములు మూయబడి ఉంటాయి (యెహె 46:1) సమాజమందిరములు ఒక్క విశ్రాంతిదినమున, మరియు నెలపొడుపు దినములందును, పండుగదినములలోను, నియామక కాలములలోను (లేవీయ 23వ అధ్యాయం) మాత్రమే తెరవబడతాయి. మిగతా రోజులలో మూయబడి వుంటాయి. ఈ సాతాను సంఘాలన్నీ 2వరోజు నుండి 7వరోజు వరకు మూసివుంచి మొదటిరోజున తెరుస్తున్నారు. ఇది బైబిలుకి ఎంత వ్యతిరేకం పైగా దానికి **"పునరుత్థానదినం"** అని ఒక మోసకరమైన మాట జనములకు ప్రచారం చేసి మోసం చేస్తున్నారు. పునరుత్థానదినం వారం వారం వస్తుందా? సంవత్సరానికి ఒక్కసారి వస్తుందా? కనీసం ఇంగిత జ్ఞానం కూడా లేని వీరా క్రైస్తవ విశ్వాసులు? క్రైస్తవ బోధకులు? ఒక రోజున "క్రీస్తు సంఘం" సభ్యురాలట ఒకామె బైబిలు పట్టుకొని పరుగెడు తుంది... ఎక్కడకమ్మా వెళ్తున్నావు అని అడిగాను. ఈ రోజు పునరుత్థానదినం కదాండీ! ఆరాధనకి వెళ్తున్నాను అంది. పైగా ప్రతీ ఆదివారం సంస్కారం ఇస్తారట. దానికోసం ఉరుకుతుంది. అప్పుడు ఆమెను ఆపి చెప్పాను. ఆదివారం పునరుత్థానదినం కాదని, వారం, వారం రాదని, అది సంవత్సరానికి ఒక్కసారే పునరుత్థానదినం వస్తుందని అదీ బైబిలు క్యాలెండరు ప్రకారం ఆబీబ్ / నీసాన్ 17వ తారీఖు అని చెప్పాను. **ప్రతీ ఆదివారం పునరుత్థాన దినమైతే మరి ప్రతీ శుక్రవారం గుడ్‌ఫ్రైడే అవ్వాలి కదా?** అని అడిగితే... నిజమే కదా! అంటూ ఆలోచించడం మొదలెట్టింది. నీవు తినేది సంస్కారం కూడా కాదమ్మా. బైబిలు సంస్కారం లేని చెత్త బోధకులు ఇస్తున్న తప్పుడు సంస్కారం అది. దాన్ని ప్రతీ వారం, ప్రతీసారి తింటే నరకానికి వెళ్ళవలసి వస్తాది అని చెప్పాను. మరణ దినం కూడా సంవత్సరానికి ఒక్కసారే వస్తాది, వారం వారం రాదు అని చెప్పడం జరిగింది.

రోమన్ కథోలిక్కులు యూదులపై ద్వేషభావంతో యూదుల్లా కాకుండా మనం వేరేగా సిద్ధాంతాలు మార్చుకోవాలి అని అనుకుని యూదులకు వేరుగా అంటే బైబిలుకి వేరుగా వాళ్ళు

సిద్ధాంతాలు రూపొందించుకున్నారు. వాటి నుండి వచ్చినవే ఈ తప్పుడు సిద్ధాంతాలు. వాటినే ప్రొటెస్టెంటు సంఘాలు గుడ్డిగా ఫాలో అవుతున్నాయి.

- ❋ యూదులు / ఇశ్రాయేలీయులు దేవుడు ఒక్కడే అని నమ్ముతారు. కాని కేథలిక్కులు + ప్రొటెస్టంటులు దేవుడంటే త్రిత్వం లేక దిత్వం అని నమ్ముతారు.
- ❋ యూదులు / ఇశ్రాయేలీయులు విశ్రాంతిదినాన్నే పాటిస్తారు కాని కేథలిక్కులు + ప్రభువు దినం అంటూ మోసకరంగా ప్రజలను మోళీ చేస్తూ వుంటారు.
- ❋ యూదులు / ఇశ్రాయేలీయులు దేవుని పేరుని ఖచ్చితంగా హెబ్రీలోనే పలుకుతారు. (యావె – యషువ మెస్సీయ అని) కాని కేథలిక్కులు + ప్రొటెస్టంటులు భాష భాషకు పేరు మార్చి సంకరనామములు ఉపయోగిస్తూ ఉంటారు. ఆది అపోస్తలులు ఉచ్ఛరించిన నామంగాని, పరలోకం నుండి దిగి వచ్చిన దేవదూత చెప్పిన నామం గాని వీరు ఉపయోగించరు.
- ❋ యూదులు / ఇశ్రాయేలీయులు దేవుడిచ్చిన క్యాలెండరును ఉపయోగిస్తారు. కాని కేథలిక్కులు + ప్రొటెస్టంటులు సాతాను సంబంధులు గనుక రోమన్ క్యాలెండరుని ఉపయోగిస్తారు.
- ❋ యూదులు / ఇశ్రాయేలీయులు దేవుడిచ్చిన పండుగలు, దేవుడిచ్చిన నియామక కాలములు ఆచరిస్తూ వుంటారు. కాని కేథలిక్కులు + ప్రొటెస్టంటుల బైబిలు క్యాలెండరులో లేని పండుగలు నియమాక కాలములు ఆచరిస్తారు. వాటికి అసలు బైబిల్లో ఆధారలే లేవు. గనుక అన్ని దినాలు సమానం కాదు. ఎప్పుడు బడితే అప్పుడు చేసే పనులు కావు. ఖచ్చితంగా ఆరుదినములు పనిచెయ్యాలి. ఏడవ దినమున విశ్రమించి ఆయనను ఆరాధించాలి. అది క్రమము.



## యషువ మెస్సీయ - ఆయన శిష్యులు ఉపయోగించిన క్యాలెండరు :

| బైబిలు నెలలు | బైబిలు పండుగలు | బైబిలు నెలలకు సరిపోవు ఇంగ్లీషు నెలలు | బైబిలు నెలలకు సరిపోవు తెలుగు నెలలు |
|---|---|---|---|
| **1. నీసాన్ / ఆబీబ్**<br>(ఎస్తేరు 3:7) | **పస్కా పండుగ 14**<br>(యషువ మెస్సీయ మరణదినము)<br>పులియని రొట్టెల పండుగ దినములు 15 నుండి 21 వరకు | మార్చి - ఏప్రిల్ | చైత్రము |
| **2. జీవ్ / ఇయ్యార్**<br>(1రాజులు 6:1) | | ఏప్రిల్ - మే | వైశాఖము |
| **3. సీవాన్**<br>(ఎస్తేరు 8:9) | **వారముల పండుగ**<br>(పెంతెకోస్తు పండుగ) | మే -జూన్ | జ్యేష్ఠము |
| **4. తమ్మూజ్**<br>(జెకర్యా8:19) | | జూన్ - జూలై | ఆషాఢము |
| **5. అవ్**<br>(ఎజ్రా 7:9) | | జూలై - ఆగష్టు | శ్రావణము |
| **6. ఏలూల్**<br>(నెహెమ్యా 6:15) | | ఆగష్టు - సెప్టెంబర్ | భాద్రపదము |
| **7. ఏతనీమ్ / టిష్రీ**<br>(1రాజులు 8:2) | **జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ -1**<br>**పాపప్రాయశ్చిత్తార్థ దినము - 10**<br>**పర్ణశాలల పండుగ -15-22**<br>(యషువ మెస్సీయ జన్మదినము) | సెప్టెంబర్ - అక్టోబర్ | ఆశ్వయుజము |
| **8. బూల్**<br>(1రాజులు 6:38) | | అక్టోబర్ - నవంబర్ | కార్తీకము |
| **9. కిస్లేవ్**<br>(జెకర్యా 7:1) | | నవంబర్ - డిశంబర్ | మార్గశిరము |
| **10. టెబెత్**<br>(ఎస్తేరు 2:16) | | డిశంబర్ - జనవరి | పుష్యము |
| **11. షెబాత్**<br>(జెకర్యా 1:7) | | జనవరి - ఫిబ్రవరి | మాఘము |
| **12. ఆదార్**<br>(ఎస్తేరు 3:13) | | ఫిబ్రవరి - మార్చి | ఫాల్గుణము |

**4. ఆది అపోస్తలులు "ప్రతిదినము" దేవాలయములో కూడుకున్నారని వాక్యంలో ఉన్నది కదా! అ॥కార్య 2:46 3:2 తప్పేముంది? ప్రతిదినము మనం ఆరాధన చేసుకోవచ్చని ఈ వాక్యం చెప్పడం లేదా?**

జ. చాలా చక్కటి ప్రశ్న... మరి తమరు కూడా ప్రతీ దినము మీ దేవాలయాన్ని తెరిచి మీ విశ్వాసులను ఎవరినీ అసలు పనికి వెళ్ళనివ్వకుండా ఆరాధించండి. ఉద్యోగస్తులను ఉద్యోగాలు మాన్పించి వెయ్యండి. కూలిపనులు చేసుకునే వారిని సహితం కూలిపనులకు వెళ్ళనివ్వకండి. ప్రతీరోజు దేవాలయం తెరవండి, ప్రార్ధనలు, ఆరాధనలు చెయ్యండి. చేస్తారా? ఇదే విషయం ఒక పాస్టర్‌ని అడిగితే...??? అప్పుడు అతనికి అర్థం అయ్యింది. మీరు కేవలం విశ్రాంతిదినమైన శనివారంను తప్పించడాన్కి ఆడే నాటకాలకి చూపే వాక్యం ఇది. అంతేగాని ఆ వాక్యాన్నే ఆధారంగా తీసుకొని మీరు మీ దేవాలయములను అన్ని దినాలు తెరుస్తారా? మీ డ్రామాలు మాకు తెలియవా? వాక్యంతో మీరు ఎన్ని డ్రామాలు ఆడతారో మాకు తెలియవా? అపోస్తలుడైన పేతురు – యోహానులు యెరూషలేములో ఉన్నప్పుడు వారు చేసిన పని అది. కాని తరువాత వారు ఎక్కడెక్కడికి వెళ్ళి సువార్త ప్రకటించారో అది వద్దా తమకు? పేతురు ఎక్కడ చనిపోయాడు? ఎలా చనిపోయాడు? యోహాను ఎక్కడ చనిపోయాడు? ఎలా చనిపోయాడు? ఒక్కసారి ఆలోచించండి. అపోస్తలులంతా యెరూషలేములోనే కూర్చుని "భజన" చేసుకుంటూ ఉంటే సువార్త ప్రపంచమంతా ఎలా ప్రచారం అయ్యింది. మరీ గుంటనక్కల్లా ఆలోచించకండి, కొంచెం ఒళ్ళు, కళ్ళు దగ్గర పెట్టుకుని బైబిలు చదివి, పరిశుద్ధాత్మ సహాయాన్ని తీసుకుంటే మంచిది.

**5. విశ్రాంతిదినాన్ని పాటించే మీకు "ముసుగు" ఉందని బైబిలు చెప్తుంది. ఒకసారి 2కొరింథీ 3:12–18 వరకూ చదవండి.**

జ. ముసుగా? మాకా? లేక మీకా? లేక ఇశ్రాయేలు / యూదులుకా? వాస్తవంగా చెప్పాలంటే "ముసుగు" మాకులేదు, మీకు కూడా లేదు. ఇది ఉన్నది ఇశ్రాయేలు / యూదులకు : వాళ్ళు మెస్సీయ వైపు తిరగలేదు గనుక అది వారిపై వుంది. 16వ వచనం వాళ్ళు ఎప్పుడైతే మెస్సీయవైపు తిరుగుతారో ఆ ముసుగు వారిపై నుండి తొలగిపోతాది. మెస్సీయవైపు తిరిగిన మనకెందుకుంటాది ముసుగు? ఎందుకురా ఏడుస్తున్నావు అంటే "ఎగదొబ్బడానికి" అన్నాడట ఒకడు. అలాగుంది మీ తంతు. ఏదోవిధంగా ఏదో ఒక వాక్యం చూపించేసి విశ్రాంతిదినం లేదని చెప్పడాన్కి చాలా ప్రయాసలు పడుతున్నారు మీరంతా కాని సెట్ అవ్వడం లేదు. నెట్ వేస్తున్నారు గాని కట్ అయ్యిపోతుంది. రీసెంట్‌గా Law or Grace అని ఒక షార్ట్ ఫిల్మ్ తీసి పేరు, ఊరు, ఆఖరికి ఫోన్‌నెంబర్ కూడా ఇవ్వకుండా యు–ట్యూబ్‌లో పెట్టారు. వాళ్ళు ఆడిన డ్రామా అంత ఇంత కాదు. డ్రామాలు వాక్యం దగ్గర పనిచెయ్యవు. సత్యమనేదాన్ని ఎవ్వరూ ఆపలేరు, అది ఒక ప్రవాహం. నీవు / మీరుఎంత ఎత్తయిన గట్టు ఏటిగట్టులా కట్టినా వరదవలె పొంగి ప్రవహించక మానదు. గాలి ఎంత వేగంగా విసిరితే అంత చక్కగా

గాలిపటం ఎగురుతుంది. అసలు మీరు లేకుండా మాకు సువార్త ఎలా జరుగుతాది? మీరు ఉండాలి, దేవుడు మిమ్మల్ని అందుకే పెట్టాడు. మీ పనే అది. మీకొక రహస్యం (సీక్రెట్) చెప్పనా? ద్వితీ 13:1-5 వరకూ చదివితే మిమ్ములను ఆయనే పంపిస్తున్నాడు. మీ తప్పుడు బోధల వలన మేము పరీక్షింపబడుతున్నాము. మేము నిజంగా ఆయనను ప్రేమిస్తున్నామో? ఆయనను హత్తుకొని ఉంటున్నామో లేదని ఆయనే మమ్మల్ని మీ తప్పుడు బోధల ద్వారా పరీక్షిస్తున్నాడు.

ఒక ఉదాహరణ చెపుతా : కండక్టర్ ఫోస్ట్ యిచ్చింది మమ్మును గవర్నమెంటు, మరళా అతనిపై నిఘా వేసి వెనుక చెకింగ్ స్క్వాడ్‌ని పంపింది కూడా గవర్నమెంటే; ఎందుకు? ఎందుకో మీకు తెలియదా? కండక్టర్ నీతి, నిజాయితీగా ఉన్నాడా? లేక అవినీతికి పాల్పడ్డాడా? తెలుసుకోవడానికి : అలాగే మీరు మాకు చెక్కింగ్ స్క్వాడ్ లాంటివాళ్ళు. నిజాయితీగా ఉన్న మమ్మల్ని మీరేమి చేయలేరు. నోరు మూసుకుని పోవలసిందే, పైగా మా గూర్చి మీరే కరెక్టు అని సర్టిఫై చెయ్యాలి. అర్థం అయ్యిందా?

**6. అపోస్తలుడైన పౌలు గలతీ 4:10లో దినములను, మాసములను, ఉత్సవ కాలములను, సంవత్సరములను ఆచరింపవద్దని వ్రాసాడు.**

జ. అవునా! అలాగా! అబ్బో చాలా గొప్పగా చదివావే? మీ చదువు గుడ్డిది, గోల చూస్తే చాలా పెద్దది, అదీ చూద్దాం....అపోస్తలుడైన సౌలు యొక్క వాడుక ఏమిటీ ముందు తెలుసుకో: చదువు అ॥కార్య 17:2. దీనికన్నా ముందు అసలు అపోస్తలుడైన సౌలుగారి యొక్క జ్ఞానం యషువ మెస్సీయతో నడచిన పేతురు గారికే అర్థం అవ్వక సతమతమవయ్యాడు 2పేతురు 3:15,16. అబద్ద బోధలు బోధించే మీకు ఆయన అంత సులభంగా అర్థం కాగలడా? అపోస్తలుడైన సౌలుగారికి బైబిలు క్యాలెండరు తెలుసు. నీకు / మీకు తెలుసా? అపోస్తలుడైన సౌలు విశ్రాంతిదినమును వాడుకగా పాటించేవాడు అ॥కార్య 17:2. పరమతండ్రియైన యావెను ఆరాధించడాన్కి యెరూషలేము వెళ్ళేవాడు అ॥కార్య 22:17, 24:11. యెరూషలేములో ఆలయం ఆదివారం మూసి శనివారమే తెరవబడి ఉంటాది. పండుగ ఆచరించమని వ్రాసాడు (1కొరింథీ 5:7) బైబిల్లో చెప్పబడిన, వ్రాయబడిన పండుగలకు కూడా వెళ్ళెడివాడు అ॥కార్య 20:16, 1కొరింథీ 16:9, కొలస్సీ 2:16 అలాంటి ఆయన దినములను, మాసములను, నియామక కాలములను, సంవత్సరములను ఆచరించవద్దని వ్రాసాడా? అది గలతీయుల గూర్చి వ్రాసాడు. వాళ్ళు దేవునిలోకి వచ్చి కూడా వారు ఎక్కడ నుండి అయితే వచ్చారో వారి ఆచారాలు కూడా పాటిస్తున్నారని, వాటిని మానమని వ్రాసాడు, అంతేగాని పరమతండ్రి యిచ్చిన దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరముల గూర్చి కాదు. వాక్యం కరెక్టుగానే వుంది. కాని మీరు వక్రీకరించి తప్పుగా చెప్పడము, తప్పుగా అర్థము చేసుకోవడమే బాగోలేదు. కనీసం యిప్పుడైనా మంచిగా

అర్థం చేసుకుని మంచి మార్గానికి రండి.

| | | |
|---|---|---|
| 1. | దినము అంటే విశ్రాంతిదినము | మార్కు 2:27,28 |
| 2. | మాసము అంటే నెలపొడుపు దినము | కొలస్సీ 2:16 |
| 3. | ఉత్సవకాలము అంటే పండుగలు | లేవీ 23వ అధ్యాయం |
| 4. | సంవత్సరము అంటే నీసాన్ 1 | బైబిలు క్యాలెండరు |

వాటి గూర్చి కాదు ఆయన మాట్లాడింది, గలతీయులు మెస్సీయలోకి రాకపూర్వం ఆచరించిన దినములను గూర్చి గలతీ 4:8 నుండి చదవండి తెలుస్తుంది.

**7. కొలస్సీ 2:16 ప్రకారం విశ్రాంతిదినము కొట్టివేయబడినది కాదా?**

జ. తమరికి కొలస్సీ 2:16 అర్థం అవ్వాలంటే ముందు పాతనిబంధనలో నెలపొడుపు దినము గూర్చి అర్థం అవ్వాలి. ఇక్కడ అమావాస్య అని తర్జుమా చేయబడింది. వాస్తవంగా అది నెలపొడుపు దినము లేక నెలల ఆరంభదినము న్యూమూన్‌డే అని ఇంగ్లీషు బైబిల్లో చదవ గలము. పరమతండ్రియైన యావె ఇశ్రాయేలీయులకు ఇచ్చిన నియామక కాలములలో అనగా లేవీ 23వ అధ్యాయంలో నెలపొడుపు అని వ్రాయించలేదు గాని సంక్యా 10:10, 28:11లో వ్రాయించడం జరిగింది. ఇశ్రాయేలు ప్రజలు ప్రతీ నెలల ఆరంభమందు (అనగా నెలపొడుపు దినమున) సమాజముగా కూడుట అనునది యావె వారికిచ్చిన చట్టము. ఈ క్రింది వాక్యాలన్నీ బైబిలు తీసి చదివి ముందు నెలపొడుపు దినము + దాని ఆరాధన క్రమము నేర్చుకుని అప్పుడు కొలస్సీ 2:16 చదివితే అర్థం కాగలదు. సంఖ్యా 10:10, 28:11, 1దిన 23:30-31, 2దిన 2:4, 8:12, 31:3, నెహెమ్యా 10:32,33, యెహెజ్కేలు 45:17, 46:1, 1సమూ 20:5, 2రాజులు 4:23, ఆమోసు 8:5, యెషయా 1:13,14, 66:23, హోషేయ 2:11, కీర్తనలు 81:3, హోషేయ 5:7, కొలస్సీ 2:16 ప్రతీ నెల పొడుపు దినమున ఇశ్రాయేలీయులు యావెకు ఆరాధన చేయుట అది వారి వాడుక దానినే అపోస్తలుడైన సౌలు ఇక్కడ వ్రాస్తూ దానిని ఆచరించమని చెప్తున్నాడు, పాపం ఈ ఆదివారపు అబద్దబోధకులు ఈ వాక్యాన్ని రివర్స్‌లో చెపుతారు. ఈ వాక్యం అర్థం కావాలంటే అపోస్తలుడైన సౌలుగారు వ్రాసిన ఇంకో వాక్యంతో దీనిని జోడించి చదవాలి. అప్పుడు చెయ్యమని వ్రాసాడో లేక చెయ్యవద్దని వ్రాసాడో తెలుస్తుంది. ఇప్పుడు చూడండి.

| 1తిమోతి 5:4 | కొలస్సీ 2:16 |
|---|---|
| కాబట్టి యవ్వనస్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశలయ్యకుండవలెనని కోరుచున్నాను. | కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ నెలపొడుపు విశ్రాంతిదినము అను వాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. |

దీని అర్థం ఏమిటి?అంటే విగ్గొట్టమని చెప్తున్నాడా? ఈ రెండు వాక్యాలు ఒకే రకంగా ఉన్నాయి. ఒకదానికేమో ఒక అర్థము, వేరొక దానికి వేరొక అర్థమా? అబద్దబోధకులు మోసం ఇప్పుడైనా గమనించారా? గనుక జాగ్రత్తగా వాక్యం చదివి అర్థం చేసుకోవడాన్ని ప్రయత్నించండి.

**8. కొలస్సీ 2:17 ప్రకారం అన్నపానములు, పండుగలు, నెలపొడుపు దినములు, విశ్రాంతి దినము అనునవి ఛాయమాత్రమే నిజస్వరూపంకాదు. గనుక నిజస్వరూపమైన క్రీస్తు వచ్చాక ఛాయతో సంబంధం ఎందుకుంటుంది?**

జ. ఏమిటి! ఏమిటి! అన్నపానములు, పండుగలు, నెలపొడుపు దినములు, విశ్రాంతి దినములు మాత్రమే ఛాయలా? మరి తమరు ఆచరించే అన్నపానములు, తమరు చేసే పండుగలు, తమరు పాటించే దినములు, తమరి ఆదివారపు ఆరాధన దినము ఛాయ కాదా? వాటిని తమరెందుకు మానరు? నిజస్వరూపం మెస్సీయలో వుంది కదా! మెస్సీయలో అవి మాత్రమే ఉన్నాయా? మారుమనస్సుబోధ, బాప్తిస్మపు బోధ, రొట్టె – ద్రాక్షారసపుబోధ, మొదలగునవి కూడా లేవా? మరి వాటినెందుకు తమరు వదలడం లేదు. దశమభాగం, చందాలు బోధ మెస్సీయలో లేదా? వాటినెందుకు తమరు వదలడం లేదు సార్? ఛాయ అంటే తెలుసా సార్ మీకు? విశ్వాసం కూడా ఛాయయేనండి, చదవండి హెబ్రీ 11:1. మరి దీనినెందుకు వదలడం లేదండి. పైగా విశ్వాసము అనునది ధర్మశాస్త్రములో ప్రధానమైనది. (మత్తయి 23:23) ధర్మశాస్త్రమే లేదని బోధించే మీరు ధర్మశాస్త్రములో ప్రధానమైన విశ్వాసం గూర్చి మాట్లాడటం తప్పు కాదా? పరలోకం మీరు చూసారా? లేక నరకం మీరు చూసారా? వాటి నిజస్వరూపం ఇప్పుడు ఇక్కడ మీరు చూపించగలరా? వాక్యం అర్థం చేసుకునే స్థితిలో లేనివారు తప్పుగా వక్రీకరిస్తున్న వాక్యం ఇది. కాని వాస్తవానికి అవి అన్నీ చేయడం విషయంలో మీరు తీర్పు పొందవద్దని సౌలుగారు హెచ్చరిస్తున్నాడు. గనుక వాక్యాన్ని చాలా జాగ్రత్తగా చదివి ఆత్మీయ జ్ఞానాన్ని పొందండి.

**9. 10 ఆజ్ఞలను దేవుడు రెండు ఆజ్ఞలుగా ఇచ్చాడు అందులో విశ్రాంతిదినం గూర్చి లేదు గనుక క్రైస్తవులు పాటించవలసిన అవసరత లేదు. మత్తయి**

జ. వెనుకటికి ఒకడు 10రూ॥లు ఇచ్చి చిల్లర యిమ్మంటే, 10 రూ॥లు తీసుకొని రెండు కాయిన్స్ ఇచ్చాడట. ఇచ్చినవి రెండు కాయిన్సే కాని ఇచ్చినవి అందులో ఉన్నవి 10 రూ॥లు. ఒకసారి రోమా 13:8-10 వరకూ చదివితే ఈ విషయం మీకు పూర్తిగా అర్థం కాగలదు. చదవండి రోమా 13:8-10. ఇక్కడ 10 ఆజ్ఞలు ఉన్నాయా? లేక రెండు ఆజ్ఞలే ఉన్నాయా? ఎవడైనా 10 రూ॥లకి చిల్లర యిమ్మంటే 2 రూ॥లు ఇస్తాడా? 2 రూ॥లు ఇస్తే మీరు తీసుకుంటారా? ఎక్కడ ఆలోచిస్తున్నారు? ఏమి చదువుతున్నారు. యాకోబు 2:10-11 కూడా చదవండి.

**10. యోహాను 1:17 ప్రకారం ధర్మశాస్త్రం మోషే ద్వారా అనుగ్రహింపబడింది. కృప, సత్యము యేసుప్రభువు ద్వారా వచ్చింది. గనుక మనకు ధర్మశాస్త్రంతో పనిలేదు**

జ. ధర్మశాస్త్రం అంటే తప్పు–ఒప్పులను తెలియజేసేది. ధర్మశాస్త్రం లేకుండా పాపము ఆరోపింప బడదు. ధర్మశాస్త్ర కాలములో కూడా కృప, సత్యము ఉన్నాయి. కృష, సత్యము అనే ఈ మాటలు పాతనిబంధన గ్రంథంలో ఎన్ని సార్లున్నాయో చదివితే తెలుస్తుంది. కృప అంటే గ్రేస్ : గ్రేస్ మార్కులు ఎవరికి ఇస్తారంటే కష్టపడి పరీక్ష వ్రాసి పాస్ అవ్వడానికి 1 లేదా 2 మార్కులు తక్కువ వచ్చిన వ్యక్తికి కలుపుతారు. తద్వారా అతను / ఆమె గ్రేస్ మార్క్స్ ద్వారా పాసవుతారు. దాన్ని కృప (గ్రేస్) అంటారు. అంతేగాని బ్లాంక్ పేపరు యిచ్చిన వానికి కలపరు. అర్ధమయ్యిందనుకుంటున్నాను. నోవాహు యావె కృపను / దయను పొందెనని ఆది అటులనే పాత నిబంధనలోని భక్తులు అనేకులు ఆయనను కృపావాత్సల్యము గలవాడని కూడా పొగిడి ప్రశంసించారు. గనుక కృప, సత్యము అనుకుంటూ క్రియలు లేకుండా కూర్చోమని బైబిలు చెప్పడం లేదు.

**11. గలతీ 3:17 ప్రకారంగా ధర్మశాస్త్రం 430 సం॥రాల తర్వాత వచ్చింది. అంతకు ముందు లేదు గదా?**

జ. ఆదామును సృష్టించిన పరమతండ్రియైన యావె అతనికి ఒకే ఒక్క ఆజ్ఞ ద్వారా ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. **"ఈ పండు తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు"** అనునది ఆజ్ఞ. ధర్మశాస్త్రం అంటేనే ఆజ్ఞ. ఆజ్ఞాతిక్రమమే పాపమని బైబిలు చదివే ప్రతీ వానికి తెలుసు. అయితే 430 సం॥ల తర్వాత వచ్చినవి ఎక్కువ ఆజ్ఞలు. అవన్నీ మొత్తం 613 ఆజ్ఞలుగా యూదులు లెక్కించారు. క్రైస్తవుడు అనేవాడు ఎవడూ, క్రైస్తవ బోధకుడనేవాడు గాని ఎవడూ ఈ 613 ఆజ్ఞల సంగతి ఎరుగక ధర్మశాస్త్రం లేదు అంటూ అబద్ధపుబోధలు చేస్తున్నారు. ధర్మశాస్త్రం లేకపోతే పాపము ఎలా ఆరోపింపబడుతుంది? గనుక ధర్మశాస్త్రమును బట్టే మంచి బోధకులు – అబద్ధ బోధకులు తమ బోధలను కొనసాగించుచున్నారు ధర్మశాస్త్రము మారకపోతే.

**12. ఎఫెస్సీ 2:14 ప్రకారం విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రం కొట్టి వేయబడిందని పౌలుగారు వ్రాసారు గదా!**

జ. విధిరూపకమైన ఆజ్ఞలు అంటే ఏమిటి? అవి ఎవరెవరి మధ్య వున్నాయి అనునది క్రైస్తవ బోధకులు విపులంగా విడదీసి బోధించాలి కాని అది చెయ్యరు. ఈ విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రం యూదులకు – అన్యులకు మధ్య ఉన్న ద్వేషపు గోడ :

ఉదాహరణకు : యూదులు – అన్యులను వివాహమాడకూడదు

యూదులు – అన్యులతో కలిసి భోజనం చేయకూడదు

అన్యుడు యూదుల సమాజ మందిరానికి రాకూడదు

అనునవి. అంతేగాని 613 ఆజ్ఞలు గల పూర్తి ధర్మశాస్త్రం కాదు. కనీసం ఈ మాత్రం యింగిత జ్ఞానం కూడా లేకుండా క్రైస్తవ బోధకులు బోధిస్తున్నారంటే నిజంగా వీరు బోధకులా? లేక శోధకులా? ఒకసారి ఆలోచించండి.

**13. 2 కొరింథీ 3:14 ప్రకారం పాత నిబంధన కొట్టి వేయబడింది.**

జ. మరళా అదే ఏడుపు. అలవాటైపోయిన ఏడుపు ఇది. ఇది పాత నిబంధన అంటే పాత రక్త నిబంధన, క్రొత్త నిబంధన అంటే క్రొత్త రక్త నిబంధన : యషువ మెస్సీయ పాత రక్త నిబంధనను అంటే మేకల యొక్కయు, కోడెల యొక్కయు, ఎడ్ల యొక్కయు రక్తం ద్వారా కాకుండా పస్కా బలి పశువుగా తన స్వంత రక్తముతో నిబంధన చేసాడు. పాత దాన్ని కొట్టి వేసాడు. ఇంత సింపుల్‌గా వాక్యం చెపుతుంటే దీన్ని తీసుకెళ్ళి 613 ఆజ్ఞలను ముడిపెట్టేసి అందులో ఉన్న విశ్రాంతిదినము లేదని చెప్పడాన్కి సాతాను బోధకులు ఆడుతున్న నాటకం.

**14. మరి ధర్మశాస్త్ర ప్రకారం సున్నతి కూడా చెయ్యించుకోవాలి. మీరందరూ చెయ్యించుకున్నారా?**

జ. నీవు / మీరు బైబిలు చదువుతున్నారా లేక ఎవరో చెప్పింది వింటున్నారా? ఒకసారి అ॥కార్య 15వ అధ్యాయం చదవండి. అన్యులకు సున్నతి అవసరం లేదు. అది మినహాయింపుగా యివ్వబడింది. అది మొదటి శతాబ్దంలోనే తలెత్తిన సమస్య. అప్పుడే, అక్కడే అది పరిశుద్ధాత్మ ద్వారా పరిష్కరించబడింది. ఇక ఇప్పుడు క్రొత్తగా దాని గురించి ఆలోచించ వలసింది లేదు. గనుక అన్యజనులమైన మనకు సున్నతి అవసరం లేదు.

**15. గలతీ 5:4 ప్రకారం ధర్మశాస్త్ర ప్రకారంగా నడిస్తే క్రీస్తు కృపలో నుండి వేరు చేయబడినట్టే అని ఉంది.**

జ. అది **"సున్నతి"**ని గూర్చి చెపుతూ వ్రాసిన వాక్యం. ఒకసారి అదే అధ్యాయం 5:1-3 వరకూ చదువు. గలతీయులును భ్రమ పరిచే సున్నతి సంబంధులు ఉన్నారు అక్కడ. వారి కొరకు వ్రాయబడిందే గలతీ పత్రిక. గలతీ పత్రికంగా **సున్నతిని** గూర్చే వ్రాస్తున్నాడు అపోస్తలుడైన సౌలు.

**16. ధర్మశాస్త్రం కేవలం బాలశిక్షకుడు, విశ్వాసం వచ్చిన తరువాత బాలశిక్షకుని సహాయం మనకు అవసరం లేదు.**

జ. బాలుడు / బాలిక తినే వరకు అమ్మ తినిపిస్తాది కాని వాళ్ళంతట వాళ్ళే తినడం మొదలు పెట్టాక ఇక అమ్మ తినిపించనక్కరలేదు అంటే కొంచెం అతుకుతాదేమో గాని అదీ అమ్మ చేతితో ఎలా తినిపించిందో అటులనే వీరు కూడా చేతితోనే తినాలి, కాళ్ళతో కాదు. పెదబాలశిక్ష, చినబాలశిక్ష అని ఉంటాయి. వాటి ద్వారా అక్షరాలు నేర్చుకుంటాం. పెద్దవారము అయ్యిపోతాము. పెద్దవారము అయ్యిపోయాము గనుక ఆ అక్షరాలతో సంబంధం లేదు అంటూ కనీసం సంతకం కూడా చెయ్యలేము. మెంటల్ ఆసుపత్రిలో అందరూ పిచ్చి వాళ్ళే ఉన్నట్లు క్రైస్తవ్యంలో అందరూ అబద్ధబోధకులే ఉండడం వలన సత్యం ఎవరికీ తెలియడం లేదు. ధర్మశాస్త్రం లేకుండా విశ్వాసం ఎక్కడ నుండి వచ్చిందో ఈ వాక్యం చదివి చెప్పండి. మత్తయి 23:23. (విశ్వాసము ధర్మశాస్త్రమున ప్రధానమైనది).

ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును కనికరమును **విశ్వాసమును** విడిచి పెట్టితిరి. పుస్తకాలు వ్రాసే ప్రతివాడు వందల పేజీలు వ్రాస్తున్నాడంటే వాడు బాలశిక్షలో

నేర్చుకున్న అక్షరాలనే వ్రాస్తున్నాడు. ఎంతసేపు ఏదో వంక చూపించి డొంక పట్టుకొని ఏడుద్దామని చూడకండి.

**17. సమాప్తమైనది అని (యోహాను 19:28,30) చెప్పి యేసు అంతా సమాప్తం చేసేసాడు.**

జ. ఏమిటి సమాప్తమైనది? ఆయన ఎందుకు వచ్చాడో ఆ పనిని సమాప్తం చేసాడు. ఎందుకొచ్చాడు? అనేకులు కొరకు తన ప్రాణమును క్రయధనముగా యివ్వడానికి వచ్చాడు మత్తయి 20:28. దానినే యిచ్చి సమాప్తం చేసాడు. ధర్మశాస్త్రాన్ని కొట్టేసి కాదు. ధర్మశాస్త్ర ప్రకారమే బలి అయ్యాడు. బలులు, నైవేద్యములన్నీ ధర్మశాస్త్రమును బట్టే అర్పించబడ్డాయి.

**18. రోమా 10:4 ప్రకారం క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు.**

జ. ఇది సుద్ద తప్పుడు తర్జుమా... గ్రీకులో చూస్తే TELOS అని వుంటుంది. అంటే ధర్మశాస్త్రమునకు **గురి** అని అర్థము. ఆయనే ధర్మశాస్త్రము; ధర్మాలను బోధించినదే ఆయన. ఆయన బోధనలన్నీ ధర్మశాస్త్ర ప్రకారంగానే జరిగాయి. ఆయన నడిచిన విధానం, పండుగలు ఆచరించిన విధానం, ఆయన పాటించిన క్యాలెండరు అన్నీ ధర్మశాస్త్రమునకు సంబంధించినవే! ఆఖరికి ఆయన బలి అయ్యింది పస్కా పశువుగా కూడా ధర్మ శాస్త్ర సంబంధంగానే; గనుక ఆయన ధర్మశాస్త్రమునకు గురి అయ్యి ఉన్నాడు. సమాప్తి కాదు.

**19. హోషేయ 2:11 ప్రకారం ఉత్సవకాలములను, పండుగలను, అమావాస్యలను, విశ్రాంతి దినములను నియామక కాలములను మాన్పింతును అని చెప్పాడు, మాన్పించాడు.**

జ. **దానివి**, యావెవి కావు. ముందు **"దానివి"** అంటే ఏమిటో తెలుసుకుని మాట్లాడితే మంచిది. ఎందుకంటే... యావె ఉత్సవకాలములు, పండుగలు, నెలపొడుపులు, విశ్రాంతి దినములు నియామక కాలములు లేవి 23వ అధ్యాయంలో వ్రాయబడినవి మాన్పించబడలేదు. హోషేయ కాలం ఏనాటిది. నహూము కాలము ఏనాటిది?? నహూము ప్రవక్త ద్వారా ఏమి చెపుతున్నాడో చదువు నహూము 1:15, అటులనే జెఫన్యా కాలంలో జెఫన్యా ద్వారా ఏమి మాట్లాడుతున్నాడో చూడు : జెఫన్యా 3:18, జెకర్యా కాలం చూడు, జెకర్యా ద్వారా ఏమి మాట్లాడుచున్నాడో చూడు జెకర్యా 14:16-18. ఇక క్రొత్త నిబంధన కాలంలో యషువ మెస్సీయ, ఆయన శిష్యులు + ఆయన చనిపోయాక సమాజము పాటించిన పండుగలు తమ కళ్ళకు కనబడటం లేదా? అంత అంధత్వంతో సాతాను మిమ్మును మొత్తిందా? లేక మీ అబద్ధబోధకుల ద్వారా గుడ్డివారై గుడ్డిగా బైబిలు చదువుతున్నారా? మరీ ఇంత అంధత్వమా మీకు? వెనుక భాగంలో చార్టు వేసాము చూడండి. యషువ మెస్సీయ ఆయన శిష్యులు, మరియు ఆదిమ సమాజము ఏమేమి పండుగలు ఆచరించారో ఏమేమి నియామక దినములు చేసారో? విశ్రాంతిదినములు, నెలపొడుపు ఆరాధనలు నేటికినీ ప్రపంచపరంగా పరమతండ్రియైన యావెకు జరుగుతూనే ఉన్నవి. ఒక్క సాతాను సంబంధులు, యావె వ్యతిరేకులు, అక్రమస్తులు తప్ప మిగిలిన వారంతా వీటిని అనుసరిస్తూనే ఉన్నారు. హోషేయ 2:11 ఇదేమి ప్రవచనము కాదు, లేక అదేమీ యావె నియమించిన వాటి విషయం గూర్చి కాదు అని గ్రహించండి.

**20. విశ్రాంతిదినమున చేయకూడదని ఎన్నో చెప్పబడినవి. అవి అన్నీ మీరు పాటిస్తున్నారా?**

జ. ఏవి చెయ్యాలో ఏవి చెయ్యకూడదో మాకు తెలుసు. విశ్రాంతిదినమంటేనే కిట్టని మీకెందుకు ఈ నాటకాలు? విశ్రాంతిదినమున కొన్ని పనులు చెయ్యకూడదు గాని మేలు కలిగే పనులు అన్నీ చేయవచ్చును. కొన్ని పనులు పరిస్థితులను బట్టి చేయడం తప్పు కాదు.

**21. విశ్రాంతిదినము ఆచరించని వారికి "మరణ శిక్ష" అని వుంది. మీరంతా మరణశిక్షకు వారసులే గదా!**

జ. విశ్రాంతిదినమును నమ్మని, ఆచరించని మీకు మరణశిక్ష. మాకెందుకుంటుంది? మేము ఇశ్రాయేలు దేశంలో పుట్టకపోయినా అన్యదేశంలో జీవిస్తూ ఇశ్రాయేలీయులను వెంబడిస్తున్నాము. వాళ్ళు ఒలీవ చెట్టు అయితే మేము అడవి ఒలీవ చెట్లము మీరైతే ఫలింపని పనికిమాలిన చెట్లు. నరకబడి అగ్నిలో వేయబడడాన్కి తప్ప దేనికి పనికి రారు. అది చూసు కోండి.

**22. క్రీస్తు సిలువతో "విశ్రాంతిదినము" కొట్టివేయబడింది. ఆయన పునరుత్థాన దినము ఆదివారం క్రొత్తదినముగా ఆయన ఇచ్చారు.**

జ. ఒకసారి లూకా 24:56 చూడండి. యషువ మెస్సీయ సమాధిలో వుండగా సమాజము విశ్రాంతిదినమున కూడినది. అక్కడ నుండి 7 విశ్రాంతిదినములు అయ్యితేనేగాని పెంతెకోస్తు పండుగ రాదు. 7 విశ్రాంతిదినముల తరువాత ఆది సమాజము పెంతెకోస్తు పండుగ ఆచరించినది (అ॥కార్య 2:1). గనుక మీ పిచ్చి మాటలు మా దగ్గర చెప్పకండి. ఇక పునరుత్థాన దినానికి వస్తే యషువ మెస్సీయ బైబిలు మొదటి నెలయైన నీసాన్ / ఆబీబ్ 14వ తేదీన పస్కా పశువుగా మరణించాడు. 3 రాత్రుళ్ళు – 3 పగళ్ళు భూగర్భంలో వుండి నీసాన్ 17న పునరుత్థానుడయ్యాడు. అది ఆదివారం అని ఎలా చెప్పగలరు? అయినా నీసాన్ / ఆబీబ్ 17 పునరుత్థాన దినము ప్రతీ సంవత్సరము ఆదివారమే వస్తుందా? లేక వారం వారం పునరుత్థాన దినము ఆదివారం అవుతుందా? వారం వారం పునరుత్థాన దినము ఆదివారం అయితే, వారం వారం శుక్రవారం గుడ్ ఫ్రైడే ఎందుకు కాదో తమరు చెప్పగలరా? పాత నిబంధనలో వావివరుసల క్రమంలో తల్లి అని చెప్పి క్రొత్త నిబంధనకు వచ్చేసరికి భార్య అని చెపుతాడా దేవుడు? పా॥నిలో వారమునకు 7 రోజులు అని చెప్పి క్రొత్త నిబంధనకు వచ్చేసరికి 10 దినములు అని చెపుతాడా దేవుడు? కాస్త బుర్రపెట్టి ఆలోచించండి. మత్తయి 24:20 ఒకసారి చదవండి.

**23. ధర్మశాస్త్రము వలన ఎవరూ నీతిమంతులుగా తీర్చబడరు దానివలన ఎవరికీ నీతి కలుగదు.**

జ. ద్వితీ 6:25 చదవండి, అటులనే లూకా 1:5 కూడా చదవండి. అబద్ధ బోధకులు మాటలు వినడం మానేసి వాక్యం ఏమి చెపుతుందీ చూడండి, చదవండి.

**24. అపోస్తలుడైన పౌలు విశ్రాంతిదినం పాటించలేదు. విశ్రాంతిదినమున యూదులతో**

**తర్కించడానికి వెళ్ళేవాడు.**

జ. అ॥కార్య 17:2, 1కొరింథీ 11:1 ప్రకారం ఆయన విశ్రాంతిదినం పాటించడానికే వెళ్ళెడివాడు. విశ్రాంతిదినమున ఆరాధన చేయడం అనేది యూదులకున్న వాడుక, క్రమము యెహెజ్కేలు 46:1-5, వాదనలు పెట్టుకునే సమయం అది కాదు. అది ఆరాధన సమయం. ఒకవేళ వాదించుకుంటే విశ్రాంతిదినం అయ్యిపోయాక చర్చించి వుండవచ్చును గాని ఆరాధన సమయంలో కాదు. అబద్ధబోధకులైన మీరు ఆరాధన సమయంలో ఆరాధించడం మానేసి వాదనలు పెట్టుకుంటారా? మీరే కానప్పుడు వారు ఎలా వాదనలు పెట్టుకుంటారు? అర్థం కాదా?

**25. కొలస్సీ 2:15 ప్రకారం ధర్మశాస్త్రం కొట్టివేసాడు.**

జ. అది ధర్మశాస్త్రం కాదు. పత్రము : మనకు ఋణముగాను విరోధము గాను ఉన్న పత్రము. ఆజ్ఞలు కావు. పత్రము వేరు. ధర్మశాస్త్రము వేరు. ప్రజలు పాపం చేసినపుడు యాజకులకు పత్రాలపై వ్రాసి ఇచ్చే అలవాటు యూదులకు ఉంది. యాజకులు వాటిని చదివి ప్రాయశ్చిత్తం చేసేవారు. అలాంటి పత్రాన్ని ఆయన కొట్టివేసారు. వాటినే రోమన్ కథోలిక్కులు పాప పరిహార పత్రాలుగా అమ్ముకునేవారు. నేటికి యూదులు ఏడుపుల దగ్గర చిన్న చిన్న పత్రాలు పెట్టి ప్రార్ధనలు చేస్తూ ఉంటారు పత్రానికి - ధర్మశాస్త్రానికి కూడా తేడా తెలియకుండా బోధలు చేస్తున్నారంటే మీరు ఎంత గుడ్డి బోధకులో అర్థం కావడం లేదా?

**26. విశ్రాంతిదినమున ప్రయాణం చేయకూడదని వుంది. మీరు ప్రయాణం చేయడం నేరం కాదా?**

జ. ఒకసారి అ॥కార్య 7:26-27 వరకూ చదవు. ఇతడు ఎక్కడ నుండి ఎక్కడకు ఆరాధనకు వచ్చాడు? అదేవిధంగా అ॥కార్య 13:44 వాక్యం కూడా చదువు. పట్టణమంతా యావె వాక్యము వినుటకు కూడ వచ్చారట. పట్టణమంటే (అ॥కార్య 1:44) విశ్రాంతి దినమున నడవదగినంత ఉంటుందా? పిచ్చి ముదిరితే పిచ్చాసుపత్రికి వెళ్ళడం మంచిది. సొల్లు ప్రశ్నలు సోదెగాళ్ళని అడగాలి. వాక్యం తెలిసిన మమ్ములను కాదు. అర్థమయ్యిందా?

**27. మీరు ఎన్నయినా చెప్పండి. ఏమైనా అనండి. ధర్మశాస్త్రం మాత్రం కొట్టివేసినదే నిజం.**

జ. ధర్మశాస్త్రం కొట్టివేయలేదు గాని ధర్మశాస్త్రములో కొన్ని కొట్టివేసారు అన్నది నిజం. అవే నేను మీకు జవాబుగా చెప్పుకుంటే వస్తున్నాను. రోమా 7:1 వచనం చదువు. మనిషి బ్రతికున్నంత కాలము ధర్మశాస్త్రము అతని మీద ప్రభుత్వం చేస్తూనే వుంటుంది. ఉదా : ఒకడు ఒక మనిషిని చంపేసి రకరకాల ప్రదేశాల్లో నివసిస్తుంటే వాడిపై పోలీస్ నిఘా ధర్మశాస్త్రమే కొట్టి వేస్తే వుంటుంది. వాడు ఎప్పుడైతే చచ్చిపోతాడో అప్పుడు వాడి ఫైల్ క్లోజ్ అయ్యిపోతాది. అంటే ధర్మశాస్త్రం (క్రిమినల్ ధర్మశాస్త్రం) వాడు చచ్చిపోయేవరకూ వాడ్ని వెంటాడుతూనే ఉన్నది అన్నది నిజమే కదా! రోమా 7:1-3 వచనాలు బాగా చదివి అర్థం చేసుకోండి.

**28. 1తిమోతి 1:8-11 ప్రకారం ధర్మశాస్త్రం నీతిమంతులకు కాదు.**

జ. నిజమే, కాని నీతిమంతును ఒక్కడూ లేడు కదా? (రోమా 3:10,11) శరీరం కలిగిన ప్రతివాడు పాపి అని రోమా 7:18-25 చెపుతుంది. ఇక నీతి ఎక్కడ నుండి వస్తుంది? యషువ మెస్సీయ రక్తం వలన అంటావా? రక్తం చిందించకుండా పాపం పోదు అనేది కూడా ధర్మశాస్త్ర నియమమే కదా! అప్పుడు మాత్రం ధర్మశాస్త్రం లేదా? అన్నెందుకు మీరు చూపించిన వాక్యంలోనే (1తిమోతి 1:11) చదవండి. అక్కడే మీకు జవాబు దొరుకుతుంది.

**29. ఆదివారం ప్రభువు దినమని (ప్రకటన 1:10) చెప్తుంది.**

జ. ప్రభువుదినం ఆదివారం అనేవాడు అబద్దబోధకుడు. విశ్రాంతిదినమునకు ఆయన ప్రభువై యున్నాడు మార్కు 2:28. విశ్రాంతి దినం అంటే శనివారం ఆదివారం కాదు. మత్తయి 28:1.

**30. పెంతెకోస్తు పండుగ ఆదివారమే వస్తుంది. గనుక అదే రోజు ఆదిమ సంఘం ఏర్పడింది.**

జ. పెంతెకోస్తు పండుగ అంటే వారముల పండుగ క్రొత్త నిబంధనలోనే కాదు పాత నిబంధనలోను ఆదివారమే (వారములోని మొదటి దినమున) వస్తుంది. గనుక దానికేమిటి వేరొక విశేషం? పస్కా పండుగ తరువాత వచ్చే 7 విశ్రాంతి దినముల తర్వాత వచ్చేదే పెంతెకోస్తు పండుగ. లేవి 23:9-21 గనుక అదేమి గొప్ప విషయం కాదు.

**31. ఆదివారం పునరుత్థానదినం (మార్కు 16:9) మేము ఆరాధించేది విశ్రాంతిదినం కాదు, పునరుత్థాన దినం.**


జ. ఈ చార్టు ఒకసారి క్లియర్‌గా చూడండి. గుడ్ ఫ్రైడే - ఈస్టర్ సన్‌డే అనునది రోమన్ కథోలిక్కుల దుర్బోధ, దాన్నే ప్రొటెస్టంటు సంఘాలు ఆచరిస్తున్నాయి.

ఆయన పస్కా పశువుగా చనిపోయింది నీసాన్ 14వ తేదీ పునరుత్థానమయ్యింది నీసాన్ 17. అది సత్యం ఒకవేళ మీరు భ్రమపడుతున్నట్లు ఆదివారమే అనుకున్నా ప్రతీ సంవత్సరము ఆదివారం రాదు కదా? అలాగని వారం వారం పునరుత్థాన దినం అవ్వదు గదా! వారం వారం పునరుత్థాన దినమైతే మరి ప్రతి శుక్రవారం గుడ్ ఫ్రైడే అవ్వాలి గదా! మరీ అంధులుగా బైబిలు చదవకండి. అబద్దబోధకుల ద్వారా మోసపోకండి. మనం ఆరాధించవలసినది విశ్రాంతి దినమున ఆదివారమున కాదు. ఆదివారం పని చేసే దినం.


**డేక్స్ బైబిలు ఏమి చెప్తుందో చదవండి.**

Matthew 12:40 r Christ was dead for 3 full das and for 3 full nights. He was put in the grave Wednesday just before the sunset and was resurrected at the end of the Saturday sunset. Good Friday should be changed to Good Wednesday. No statement says that He was buried Friday at sunset . This would make Him in the grave only one day and one night, proving His own words untrue. (V40).

Dake's Annotated Reference Bible page no 13.



# మన ఎలోహీం మరియు సర్వాధికారియైన యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు



## మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు ( 72 గంటలు)

## యోనా 1:17, మత్తయి 12:40

రోజు ప్రారంభం : రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం॥లు)

| నీసాన్ 14 | | నీసాన్ 15 | | నీసాన్ 16 | | నీసాన్ 17 | | నీసాన్ 18 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| పస్కా ఆచరించుట<br>గెత్సెమనెలో ప్రార్థించుట<br>ఆ రాత్రే పట్టబడుట | ప్రానుపై వ్రేలాడుట<br>మరణించినసమయంసమాధి<br>చేయబడిన సమయం | **మొదటి దినము** | | **రెండవ దినము** | | **మూడవ దినము** | పునరుత్థానుడైన సమయం | **ఖాళీ సమాధి** | **ఉదయం**<br>మత్తయి :<br>28:5,10<br>మార్కు 16:2,8<br>లూకా 24:1,12<br>**సాయంత్రం**<br>మత్తయి 28:16,20<br>లూకా 24:13,53<br>యోహాను |
| **బుధవారము** | | **గురువారము** | | **శుక్రవారము** | | **శనివారము** | | **ఆదివారము** | |
| అర్ధవారము దానియేలు 9:27(అక్షరార్థం) పస్కాను సిద్ధపరచు దినం సంఖ్యా 28:16 లేవి 23:5, మార్కు 15:42 లూకా 23:54, యోహాను 19:14,42 **మరణదినము** | | పులియని రొట్టెల పండుగ విశ్రాంతి దినము ఖోదేష్ మిక్రా (పరిశుద్ధ సమాజపు దినము) లేవి 23:7, సంఖ్యా 28:18 మార్కు 15:42, లూకా 23:54 | | సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1 లూకా 23:55 | | వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1 షబ్బాతు (వారపు విశ్రాంతి దినము) షబ్బాతుని ఆచరించిన దినము లూకా 23:56 ప్రభువు **పునరుత్థాన దినము** | | సూర్యారాధన దినము ఖాళీ సమాధిని దర్శించిన దినము మార్కు 16:9,20 వచనములు ప్రాచీన ప్రతులో లేవు | |

Designed by

**Bro Isaac E. Kusuma**
**Website : www.aotle-india. org**
**e-**

**32. అ॥కార్య 20:7 ఆదివారం రొట్టె విరిచారని వుంది. అంటే ప్రభురాత్రి భోజనం చేసారని బైబిలు చెపుతుంది.**

జ. అ॥కార్య 20:7వ వచనం ఈ క్రింది ఇంగ్లీషు బైబిళ్ళలో ఏమని వుందో చూడండి.

సబ్బాతులలో ఒక షబ్బాతున అంటే పస్కా నుండి పెంతెకోస్తు వరరూ వచ్చే 7 షబ్బాతులలో ఒక షబ్బాతు దినం.

గనుక పూర్తి వివరాలు తెలుసుకోకుండా అబద్దబోధకుల మాటలు నమ్మి ఇప్పటికే మోసపోయారు. ఇప్పుడైనా కళ్ళు తెరుచుకుని, మీ ప్రక్కనున్న గుడ్డి బోధకుల, గుడ్డి విశ్వాసుల కళ్ళు తెరవండి.

**అ॥ కార్య 20:7 వాక్యం 13 ఇంగ్లీషు బైబిలులో ఏమని ఉందో చూడండి.**

**1. ది న్యూ ఇంగ్లీష్ బైబిల్**
"శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**2. కంకార్డెడ్ వెర్షన్**
"షబ్బాతు దినములలో ఒక దినము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."

**3. ది న్యూ టెస్ట్‌మెంట్ బై విర్లియం బార్క్లీ**
"శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునమునకు కూడినప్పుడు...."

**4. గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్**
"శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునమునకు కూడినప్పుడు...."

**5. డయాగ్లాట్**
"(ఒక ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్)షబ్బాతులలో మొదటన,
మేము రొట్టె విరుచుటకు కూడనప్పుడు...."

**6. ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్టర్స్**
"షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**7. న్యూ ఇంటర్‌నేషన్ వెర్షన్ ఇంటర్ లైనర్ గ్రీకు/ఇంగ్లీష్ న్యూటెస్ట్‌మెంట్**
"షబ్బాతులలో ఒక షబ్బాతును మేము కూడినప్పుడు....."

**8. ది ఇంటర్ లైనర్ హిబ్రూ/గ్రీకు ఇంగ్లీష్ బైబిలు**
"షబ్బాతులలో ఒక షబ్బాతును మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**9. ది జ్యూయిస్ న్యూ టెసస్ట్‌మెంట్**
"శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."

**10. ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్**
"షబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**11. నో గ్రేటర్ లవ్ బైరుచుంగా పొడైట్**
"శనివారము సాయంత్రమున రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."

| 1వ దినము ఆదివారము | 2వ దినము సోమవారము | 3వ దినము మంగళవారము | 4వ దినము బుధవారము | 5వ దినము గురువారము | 6వ దినము శుక్రవారము | 7వ దినము శనివారము | |
|---|---|---|---|---|---|---|---|
| | | | **నీసాన్ 14**<br>**మరణించుట** | నీసాన్ 15 | నీసాన్ 16 | **నీసాన్ 17**<br>**లేచుట** | |
| నీసాన్ 18<br>1 | నీసాన్ 19<br>2 | నీసాన్ 20<br>3 | నీసాన్ 21<br>4 | నీసాన్ 22<br>5 | నీసాన్ 23<br>6 | నీసాన్ 24<br>7(1వా.వి.ది) | **షబ్బాత్ 1** |
| నీసాన్ 25<br>8 | నీసాన్ 26<br>9 | నీసాన్ 27<br>10 | నీసాన్ 28<br>11 | నీసాన్ 29<br>12 | నీసాన్ 30<br>13 | జీవ్ 1<br>14(2వా.వి.ది) | **షబ్బాత్ 2** |
| జీవ్ 2<br>15 | జీవ్ 3<br>16 | జీవ్ 4<br>17 | జీవ్ 5<br>18 | జీవ్ 6<br>19 | జీవ్ 7<br>20 | జీవ్ 8<br>21(3వా.వి.ది) | **షబ్బాత్ 3** |
| జీవ్ 9<br>22 | జీవ్ 10<br>23 | జీవ్ 11<br>24 | జీవ్ 12<br>25 | జీవ్ 13<br>26 | జీవ్ 14<br>27 | జీవ్ 15<br>28(4వా.వి.ది) | **షబ్బాత్ 4** |
| జీవ్ 16<br>29 | జీవ్ 17<br>30 | జీవ్ 18<br>31 | జీవ్ 19<br>32 | జీవ్ 20<br>33 | జీవ్ 21<br>34 | జీవ్ 22<br>35(5వా.వి.ది) | **షబ్బాత్ 5** |
| జీవ్ 23<br>36 | జీవ్ 24<br>37 | జీవ్ 25<br>38 | జీవ్ 26<br>39 | జీవ్ 27<br>40 | జీవ్ 28<br>41 | జీవ్ 29<br>42(6వా.వి.ది) | **షబ్బాత్ 6** |
| సీవాన్ 1<br>43 | సీవాన్ 2<br>44 | సీవాన్ 3<br>45 | సీవాన్ 4<br>46 | సీవాన్ 5<br>47 | సీవాన్ 6<br>48 | సీవాన్ 7<br>49(7వా.వి.ది) | **షబ్బాత్ 7** |
| సీవాన్ 8<br>50<br>**పెంతెకొస్తు** | | | | | | | |

**12. హోలీ బైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ .బి.టి.సి**
"శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**13. ది న్యూ టెస్ట్‌మెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడే బై విలియం ఎఫ్ బెక్**
"శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

గమనిక: బైబిల్ కాలమాన ప్రకారం సాయంత్రం 6గంటల నుండి మరుసటి సాయంత్రం 6గంటలకు (24గంటలు) ఒక దినము చదవండి.ఈ వాక్యాలు ఆది1:5,లేవీ 23:32, యోహాను11.9, నెహెమ్యా13:19, నిర్గమ 12:18, బైబిలు పరంగా ప్రతీ దినమునకు ముందు రాత్రి తర్వాత పగలు వచ్చును.అ॥కార్య 20:7-10 వచనములు శనివారం రాత్రి జరిగిన సన్నివేశాల్ని ఎత్తిచూపిస్తున్నాయి.అ॥కార్య 20:11తెల్లవారు వరకు సంభాషించిన తరువాత సౌలుగారు బయలుదేరి వెళ్ళినట్లు చూడగలము

| **శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు)** | **ఆదివారం పగలు** |
|---|---|
| – సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట అ॥కార్య 20:7 | – సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట అ॥కార్య 20:11 |
| – అర్ధరాత్రి వరకు ప్రసంగించుట అ॥కార్య 20:7 | – సహోదరులను అస్సులో కలుసుకొనుట అ॥కార్య 20:13 |
| – మేము కూడియున్న మేడగదిలో అనేక దీపము లుండెను అ॥కార్య 20:8 | – ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట అ॥కార్య 20:14 |
| – ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట అ॥కార్య 20:9 | గమనిక : సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె ? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన? |
| – సౌలు క్రిందికి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట అ॥కార్య 20:10 | సౌలుగారి వాడుక విశ్రాంతి దినమున సమాజ మందిరము లోనికి వెళ్ళి ఆరాధించుట అ॥కార్య 17:2, 1కొరింథీ 11:1 |
| – మరలా రొట్టె విరిచి తినుట,అంటే ఆహారము తినుట అ॥కార్య 20:11 | అపోస్తలుడైన సౌలు ఆదివారం ఆరాధన చేయలేదు చేయమని ఎక్కడా చెప్పలేదు గనుక మోసపోకండి. |
| – తెల్లవారు వరకూ విస్తారముగా సంభాషించి బయలుదేరుట అ॥కార్య 20:12 | |
| – చిన్నవాడిని బ్రతికించి వారికి విశేషమైన ఆదరణ కలిగించుట అ॥కార్య 20:12 | |
| **ఆ ది వా ర ము** | |

**33. ఆదివారం తెల్లవారి ఝామున మగ్ధలేనే మరియకు ప్రభువు కనిపించాడు.**

జ. నిజమా! అవునా! ఒకసారి ఈ వాక్యం చదువు అ॥కార్య 10:41. ఎవరికి ముందుగా కనిపించాడో నీవే చెప్పు.

**34. మార్కు 16:9లో యేసు లేచి అని వుంది.**

జ. ఎక్కడ నుండి లేచాడు? సమాధి నుండా? లేక నిద్రనుండా? సమాధి నుండి అయితే 72 గం॥ల తర్వాత లేచాడు. 84 గం॥ల తర్వాత అయితే నిద్ర నుండి లేవాలి. ఈ చార్టు పరిశీలించు. ఆదివారం లేస్తే 4రాత్రుళ్ళు అవ్వుతాయి. కాని ఆయన చెప్పింది మూడు రాత్రుళ్ళే కదా!

**35. హెబ్రీ 10:24 ప్రకారం సమాజంగా ఆదివారం కూడమని బైబిలు చెప్తుంది కదా?**

జ. సమాజంగా కూడమని చెప్పింది గాని ఆదివారం కాదు. సరిగ్గా చదువు. సమాజ మందిరాలన్నీ విశ్రాంతి దినముననే (శనివారముననే) తెరవబడతాయి. ఆదివారం తెరవబడవు. పాత – క్రొత్త నిబంధనలలో ఆదివారం పనిచేసే దినములేగాని ఆరాధన దినం కాదు. ఇశ్రాయేలు దేశంగాని – ముస్లిమ్ దేశాలు గాని ఆదివారం ఆరాధనలు చెయ్యరు. వాళ్ళంతా, వాళ్ళ దేశాలన్నీ ఆదివారం పనిచేస్తాయి. ప్రపంచానికి మనదేశమే తిరకాసుగా ఏడుస్తుంది. వాక్యానికి వ్యతిరేకంగా ఆదివారం శెలవు తీసుకుంటుంది.

**36. ఆదివారం అందరికీ అనుకూలమైన రోజు ఆ రోజు ఆరాధన చేస్తే తప్పేంటి? దేవుడు అంగీకరించడా? నరకానికి పంపించేస్తాడా?**

జ. అనుకూలమైన బోధకులను విశ్వాసులు ఏనాడో ఎనుకున్నారు (          ) అనుకూలం ఉంటేనే భక్తి చేస్తారు. ప్రతికూలంగా వుంటే భక్తి చేయలేరు, దేవుడ్ని ప్రేమించలేరు. ప్రతి కూలంగా మాట్లాడే దైవ సేవకులను కూడా ద్వేషిస్తారు (1రాజులు 22:    ) గనుక మీరు అనుకూలమైనది ఆయనకు ప్రతికూలం. ఆయన ఇష్టాన్ని మనం నెరవేర్చాలి గాని మన ఇష్టం మనం నెరవేర్చుకుంటూ మన అర్పణను అంగీకరించకుంటే ఆయన అంగీకరించడు. అయినను నా చిత్తము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక అన్న యషువ మెస్సీయ మాదిరినే మనం పాటించాలి. ముస్లిమ్ సహోదరులను చూడండి. వాళ్ళ ప్రవక్త శుక్రవారం నమాజ్ చేయమని ఆదేశిస్తే, శుక్రవారం శెలవు లేదని వారు ఆదివారం శెలవు అని ఆదివారం వస్తున్నారా? కనీసం అన్యులను చూసి అయిన బుద్ధి తెచ్చుకోవడానికి ప్రయత్నించండి.

**37. శనివారం ఒరిజినల్ విశ్రాంతిదినం కాదంట గదా! యెహెజ్కేలు 46:1 ప్రకారం నెలపొడుపు నుండి 7 రోజుల తర్వాత విశ్రాంతిదినం వస్తుందట గదా! 1,8,15,22,29 తేదీలు సబ్బాతుటల గదా!**

జ. దీనినే లూసిఫర్ సబ్బాతు (లొనార్ సబ్బాత్) అంటారు. అది సుద్ద తప్పుడు సిద్ధాంతం. దీనిపై ఒక వ్యాసమే వ్రాస్తున్నాను. అందులో చూడండి.

**38. 1కొరింథీ 16:1-3 ప్రకారం ఆదివారం చందా ప్రోగుచేసారని వ్రాయబడింది.**

జ. యూదుల / ఇశ్రాయేలీయులు సమాజంగా సోషల్ వర్క్సు షబ్బాతు అయ్యిపోయిన తర్వాత చేస్తారు. అది కరువులో ఉన్నా సహోదరులు కొరకు ప్రోగుచేయనున్న చందా. వాక్యం బాగా చదవండి. కొరింథీయులు విశ్రాంతిదినం పాటించేవారే గాని ఆదివారం ఆరాధనలు చేసినవారు కాదు (అ॥కార్య 18:1-4,8,11). బైబిలు బాగా చదవండయ్యా బాబు. ఈ అబద్ధ బోధకుల మాటలు విని మీకు మీరు మోసపోవడమే కాకుండా ఎదుటివారిని కూడా ఎందుకు మోసం చేయడాన్కి చూస్తున్నారు?

**39. యూదులు యేసుప్రభువుని నమ్మలేదు గదా! వాళ్ళని మనమెందుకు వెంబడించాలి?**

జ. యేసుప్రభువు అనే మాట 1818లో ఒక్క తెలుగు బైబిలు ద్వారానే ప్రజలకు తెలుసు. యూదులకు ఈ మాటే తెలియదు. కన్య మరియకు గాబ్రియేలు దూత వచ్చి చెప్పిన పేరు **“యషువ”**. యూదులు నమ్మకపోవడం ఏమిటి? అపోస్తలులందరూ యూదులు కారా? వారే గదా ప్రపంచానికి సువార్తను అందించినది? వారు వ్రాసిన పత్రికలే గదా మీరు చదివే క్రొత్త నిబంధన? మరీ ఇంత కామన్‌సెన్స్ లేని ప్రశ్నలా బ్రదరు వేసేది? కనీసం మీకున్న కామన్‌సెన్స్‌ని కూడా మీ బోధకులు వారే మీ అబద్ధ బోధకులు వాడనివ్వడం లేదా. ఎవడో చెప్పింది వినడం కాదు బ్రదర్, ఎవరు చెప్పినా వినాలి, కాని మనం కూడా మన సెన్స్‌తో (మన బుద్ధితో) ఆలోచించాలి. అలా ఆలోచించడం నేర్చుకోండి. అబద్ధికుడు ప్రతీ మాట నమ్ముతాడట. మరీ అబద్ధికులుగా జీవించడం? ఆరని అగ్నికి ఆహుతైపోతారు.

**40. మీరు ఆచరించే విశ్రాంతిదినము నిజమైనది కాదని, లూనార్ షబ్బాత్ కరెక్టు అని అంటున్నారు దానికి మీ సమాధానం ఏమిటి?**

జ. అది లూనార్ షబ్బాతు కాదు, లూసిఫర్ గాడి షబ్బాతు. షబ్బాతు సంఘాలలో చీలిక తేవడానికి కొంతమంది దుష్టులను సాతాను ఏర్పాటు చేసుకొని ఆడిస్తున్న నాటకం అది. యెహెజ్కేలు 46:1వ వచనం తీసుకొని నెలపొడుపు నుండి పనిచేయు ఆరు దినములు అని లెక్కించి, అక్కడ నుండి 8, 15, 22, 29 దినములు షబ్బాతులని అవి నెలలో ఏ రోజైనా రావచ్చు అని అలా వచ్చిందే షబ్బాతు అని కొన్ని వాక్యాలు అంటే 8, 15, 22, 29 తేదీలు షబ్బాతు కలిసిన వాక్యములతో జోడించి మోసం చేస్తూ వుంటారు. నెలపొడుపు దినం లెక్కించరు.

(1) 2, 3, 4, 5, 6, 7, (8)
9, 10, 11, 12, 13, 14, (15)
16, 17, 18, 19, 20, 21, (22)
23, 24, 25, 26, 27, 28, (29), 30

వీళ్ళ తప్పుడు సిద్ధాంతం ప్రకారం ఒక వారములో 8 దినాలు రెండవ వారములో 7

దినాలు, మూడవ వారములో 7 దినాలు, ఆఖరి వారములో 8 దినాలు వస్తాయి. ఎగస్ట్రాగా వచ్చే ఈ దినములను వాళ్ళు లెక్కల్లోకి తీసుకోరు. మరలా నెలపొడుపు చూసుకొని ప్రారంభిస్తారు. ఇది పూర్తి తప్పుడు బోధ.

బైబిలు ప్రకారం వారమునకు 7 రోజులు మాత్రమే నెలపొడుపు నుండి అని లేదు. ఆది కాండంలో 7 రోజులు మాత్రమే ఉన్నాయి. అక్కడ రోజులు నెలపొడుపుతో లెక్కించలేదు. వీళ్ళ తప్పుడు సిద్ధాంతం గూర్చి చెప్పాలంటే చాలా చెత్త ఉంది. గాని వేస్ట్ అనుకునే వ్రాయటం లేదు. గాని ఒక విషయం చెపుతాను. మనకు మాదిరి గురువు యషువ మెస్సీయ.

1సమూ 20:5లో యోనాతాను - దావీదు మాట్లాడుకుంటూ నేడు-రేపు-ఎల్లుండి అనే పదాలు వాడుతూ 3 రోజులు దావీదు చేలో దాకుంటాడు.

- రేపటి దినము నెలపొడుపు దినము 1సమూ 20:5
- రేపటి దినము నెలపొడుపు దినము 1సమూ 20:8
- నెలపొడుపు వచ్చినపుడు 1సమూ 20:24
- నెలపొడుపు పోయిన మరునాడు 1 సమూ 20:27

నెలపొడుపు ముందురోజు, నెలపొడుపు రోజు, నెలపొడుపు తర్వాత రోజు అనగా మొత్తం మూడు రోజుల తర్వాత దావీదు యాజకుడైన అహిమెలెక్ నొద్దకు వెళ్ళి (21:5) రొట్టెలు తీసుకొని తిన్నాడు. ఈ రొట్టెలు విశ్రాంతిదినమున తిన్నాడని యషువ మెస్సీయ మత్తయి 12:1-8 చెపుతున్నాడు.

ఈ మోసగాళ్ళ సిద్ధాంతం ప్రకారం నెలపొడుపు వెళ్ళిపోయిన 6 రోజుల తర్వాత విశ్రాంతి దినం వచ్చిందా? లేక రెండవ రోజుకే విశ్రాంతిదినం వచ్చిందా? గనుక లూనార్ షబ్బాత్ గాళ్ళు పచ్చి అబద్ధబోధకులు. వీళ్ళ గూర్చి ఎక్కువ అనావసరం అనిపించి వ్రాయడం లేదు.

ఈ సంవత్సరము క్యాలెండరు పరిశీలించండి.

ఏప్రియల్ నెలలో : 1, 8, 15, 22, 29 శనివారం వచ్చింది

జూలై నెలలో : 1, 8, 15, 22, 29 శనివారం వచ్చింది

ఇలాగే నిర్గమ కాండములో లేక మరొక ప్రదేశాలలో విశ్రాంతిదినం 1, 8, 15, 22, 29 తేదీలలో వస్తాది. అలా పడిన ఆ తేదీలు తీసుకొని బైబిలంతా లూనార్ షబ్బాతునే ఋజువు చేస్తుందంటూ సొల్లు, సోదె చెపుతూ ఉంటారు. వాక్య జ్ఞానం లేనివారు వీళ్ళ మోసంలో పడి కొట్టుకుంటారు. గనుక ఇలాంటి అబద్ధబోధకుల ద్వారా మోసపోవద్దని మనవి చేస్తున్నాను. షలోమ్.

# యావె నియామక కాలములు

## (లేవీ 23:1-44, యోబు 24:1)

| | ఇశ్రాయేలీయులకు ఇచ్చినవి | యెషువ మెస్సీయ పాటించెను | అపోస్తులులు, ఆదిమ సమాజము పాటించెను |
|---|---|---|---|
| | విశ్రాంతిదినము : లేవీ 23:3 (ప్రతీ వారములో ఏడవ దినము) | మత్తయి 4:23, 12:9, మార్కు 1:21,62, లూకా 4:16,31, 6:6, 13:10 యోహాను 9:14 | లూకా 23:56, పెంతెకోస్తుకు ముందు 7 సబ్బాతులు, అ॥కార్య 2:1, 13:14,42, 44, 15:21, 16:13, 17:2,4, 18:4,11 22:19, 26:11 వారపు కూడిక. హెబ్రీ 10:24, 1కొరింథీ 14:26-33 |
| | పస్కా పండుగ : లేవీ 23:5 (మొదటి నెల అబీబు 14వ దినము) | మత్తయి 26:2, 17-19, మార్కు14:12, 16-25 లూకా 22:1, 2:41,42, 7-20 యోహాను 2:13,23, 6:4, 11:55, 12:1, 13:1-14, 18:28,39, 19:14 | 1కొరింథీ 5:7, 11:23-29 రొట్టె - ద్రాక్షారసపు కూడిక (పస్కా) మెస్సీయ మరణ దినము |
| | పులియని రొట్టెల పండుగ లేవీ 23:6-8 (మొదటి నెల అబీబు (15-21 దినములు) | మత్తయి 26:17 మార్కు 14:1,12 లూకా 22:1,7 | అ॥కార్య 23:3, 20:6 1కొరింథీ 5:8 |
| | ప్రధమ ఫలముల పండుగ : లేవీ 23:9-22 (మూడవ నెల సీవానులో ఒక వారములో మొదటి దినము) | పెంతెకోస్తు పండుగ దినము | అ॥కార్య 2:1, 20:16, 1కొరింథీ 16:9 పరిశుద్ధాత్మ కుమ్మరించబడిన దినము |
| | జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ లేవీ 23:24,25 (ఏడవ నెల ఏతనీమ్ మొదటి దినము) | రెండవ రాకడను సూచించు దినము | 1థెస్స 4:16 |
| | పాప ప్రాయశ్చిత్తార్ధ దినము లేవీ 23:27-32 (ఏడవ నెల ఏతనీమ్ 10వ దినము) | ఉపవాస దినము | అ॥కార్య 4:16 |
| | పర్ణశాలల పండుగ : లేవీ 23:34-44 (ఏడవ నెల ఏతనీమ్ 15-21 దినములు) | యోహాను 7:2,14 | అ॥కార్య 18:20,21 ఇంగ్లీషు బైబిల్లో చూడండి. తెలుగులో లేదు. మెస్సీయ జన్మదినము |
| | అంత్య మహాదినము లేవీ 23:6 (ఏడవనెల ఏతనీమ్ 22వ దినము) | యోహాను 7:37 | |
| | నెలపొడుపు : సంఖ్యా 10:10, 28:11 (ప్రతీ నెల మొదటి దినము) 1 సమూ 20:5,18,24,27, 2రాజులు 4:23, 1దిన 23:30, 1దిన 24, 8:13, ఎజ్రా 3:5, నెహెమ్యా 10:33, కీర్తనలు 81:3, యెషయా 66:23 యెహెజ్కేలు 45:17, 46:1,3,6 | నెలపొడుపు కూడిక దినము | కొలస్సీ 2:16,17 |

# లూనార్ షబ్బాత్ క్యాలెండర్ నమూనా

| New Moon Day | Working Days | | | | | | Sabbath | Moon Phases |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 1st Qtr Waxing |
| | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | Full Moon |
| | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 3rd Qtr Waning |
| | 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 | New Moon |

**The Creator's Luni-solar Calendar**

| New Moon Day | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | |
| Day 1 | Day 2 | Day 3 | Day 4 | Day 5 | Day 6 | Sabbath |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | | | | | | |




# గ్రిగేరియన్ షబ్బాత్ క్యాలెండర్ నమూనా

**April 2017**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | | | | | | |

**July 2017**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

# The Hebrew Alphabet

| | | | | | |
|---|---|---|---|---|---|
| ו | ה | ד | ג | ב | א |
| waw | hey | dalet | gimel | bet | aleph |
| ל | כך | י | ט | ח | ז |
| lamed | kaph | yod | tet | het | zayin |
| פף | ע | ס | נן | מם | |
| peh | ayin | samekh | nun | mem | |
| ת | ש | ר | ק | צץ | |
| taw | shin | resh | qoph | tsade | |


www.aotle-india.org
isaacekusuma@gmail.com
98493 85038